అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 12 ఫిబ్రవరి 2023

మెగా జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

నకిరేకల్‌లో ఈనెల 12వ తేదీన ఉద్దీపన ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళను నకిరేకల్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వినియోగపర్చుకోవాలని చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్ కోరారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే ఉద్దీపన చైర్మెన్ వేముల వీరేశం నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమం నిరుద్యోగ యువతీ, యువకుల కుటుంబాలలో వెలుగులు నింపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ జాబ్ మేళాను ఏడవ తరగతి నుండి డిగ్రీ వరకు, పీజీ, బీటెక్, ఎంటెక్ చదువుకున్న యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నకిరేకల్‌లో సాగుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర

నవతెలంగాణ-నకిరేకల్

హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా శనివారం నకిరేకల్‌లోని మూసీ రోడ్డు, పద్మశాలీ కాలనిలో వివిధ వర్గాల ప్రజలను, పద్మశాలీ కుటుంబాలను టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, నాయకులు ఎండీ. యూసుఫ్ , ధనమ్మ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , నర్సింగ్ మహేష్ గౌడ్, వంటెపాక సతీష్, చెరుపల్లి సైదులు, పొట్టబత్తుల నరేష్, రాపోలు నగేష్, వంటెపాక నక్షత్, పశుపతి, తిరుమలమ్మ, సాయి, పందిరి సతీష్, వెంకటేష్, దైద సురేష్, నాగరాజు, మహేష్, మధు పాల్గొన్నారు.

ప్రొటో కాల్‌పై జెడ్పీలో ఎంపీపీల రగడ



- అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన
- సాదాసీదాగా జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశం
- గైర్హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-నల్లగొండ

మండలాలలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలలో ప్రొటోకాల్ పాటించకుండా శిలా ఫలకాలలో పేర్ల నమోదు విషయంలో తమను అధికారులు అవమానం పరిచే విధంగా వ్యవహరిస్తున్నారని జిల్లాలోని అన్ని మండలాల ఎంపీపీలు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయా మండలాల ఎంపీపీలు ప్రోటోకాల్ విషయంలో రగడ సృష్టించి జిల్లా పరిషత్ చైర్మెన్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జిల్లా సర్వసభ్య సమావేశం జెడ్పీటీసీలు, ఎంపీపీల మధ్య రస బసగా మారింది. రానున్న వేసవి దృష్ట్యా జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని ప్రజాప్రతినిధులు కోరారు. జిల్లాలోని అన్ని మారుమూల గ్రామాలలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయించాలని ఆయా మండలాల జెడ్పీటీసీలు అధికారులను కోరారు. యాసంగి సీజన్లో వరి పంట విస్తీరిన పెరిగినందున దానికి తగ్గట్టుగా విద్యుత్తును అందించి



పంటలను కాపాడాలని కోరారు. ప్రతి రెండు నెలలకోసారైనా మిషన్ భగీరథ ట్యాంకులను శుభ్రం చేయాలని కేతపల్లి జడ్పీటిసి బొప్పని స్వర్ణలత సురేష్ అధికారులకు సూచించారు. ట్యాంకులను శుభ్రం చేయకపోవడం వల్ల ట్యాంకుల ద్వారా మురికి నీరు వస్తుందని దీని ద్వారా ప్రజలు అనారోగ్యాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. వేసవికాలంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి అన్నారు.కరెంటు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, అంగన్వాడీ భవనాల నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని, వేసవి కాలం వచ్చేసింది కాబట్టి రైతుల పంటలకు ఇబ్బంది కలుగకుండా విద్యుత్ సరఫరా అందించాలని అధికారులను ఆమె కోరారు.

నకిరేకల్ ఎమ్మెల్యే పై ఎంపీపీ ఆగ్రహం

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు సమావేశంలో కలెక్టర్ ముందు మండిపడ్డారు. విలువల్లేని పదవులు తమకొద్దంటూ ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్థానిక ప్రజాప్రతినిధులను లెక్కచేయకుండా అధికారులను లోబరు చుకొని నిధులను ఆపుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాలలో అభివృద్ధి పనులకు ప్రారంభిస్తున్న సమయంలో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట వింటూ ప్రొటోకాల్ పాటించని అధికారిపై



కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, గైరాజరయ్యారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ కాంతమ్మ, ఆయా మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం... జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి

కేసీఆర్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. జిల్లాలో రైతులు వేసుకున్న ఏ ఒక్క పంట వెళ్ళిపోకుండా కాపాడుతామన్నారు. వ్యవసాయానికి కరెంటు సరిగా అందడం లేదు అనడం సరైంది కాదన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ఒకటి రెండు రోజులు సమస్యలు తలెత్తాయని, అవి వెంటనే పరిష్కారం అయ్యాయని తెలిపారు. వేసవి దృష్ట్యా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు... జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

జిల్లాలోని మండల స్థాయిలో ఆయా పనుల శంకుస్థాపనలో అధికారులు ప్రొటోకాల్ విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మండల స్థాయి కార్యక్రమాలలో అధికారులు ఎంపీపీని సంప్రదించి ప్రొటోకాల్ అమలు చేయాలి. మండల సర్వసభ్య సమావేశాలకు మండల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. గైరాజర్ అయ్యే అధికారులు ఎంపీపీ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

నూతన పనులకు జెడ్పీటీసీ, ఎంపీపీలకు ప్రాధాన్యత ఇవ్వాలి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నూతనంగా ఇచ్చే అభివృద్ధి పనుల్లో జెడ్పీటీసీ, ఎంపీపీలకు ప్రాధా న్యత ఇవ్వాలి. వేసవి దృష్ట్యా విద్యుత్, త్రాగు, సాగు నీటి సమస్యలు తలెత్తకుండా ఆయా రంగాల అధికారు లతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక రివ్యూను నిర్వహించాలి. దేశం గర్వించ తగ్గ పథకం మిషన్ భగీరథ అన్నారు. 45 వేల కోట్లతో కేసీఆర్ దీనిని రూపకల్పన చేసి రాష్ట్ర ప్రజలకు ఇంటింటికి మంచినీరు అందిస్తున్నారన్నారు. మిషన్ భగీరథ ట్యాంకులను రెండు నెలలకు ఒకసరి శుభ్రపరచాలి. జాతీయ రహదారులపైన ఉన్న అండర్ ప్రాసెస్‌ను శుభ్రపరచాలని పేర్కొన్నారు.



ధన్యజీవి ధనియాకుల గురువయ్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం)ఉమ్మడి సూర్యాపేట డివిజన్ కార్యదర్శి ధనియాకుల గురువయ్య ధన్యజీవి అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శనివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ధనియాకుల గురువయ్య 24వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.1999 ఫిబ్రవరి 11న సూర్యాపేటలో కాంగ్రెస్ హంతక మూట అతి కిరాతకంగా దారి కాసి హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన చనిపోయి 24 ఏండ్లవుతున్నా నేటికీ ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నాయని గుర్తు చేశారు.గురవయ్య చిన్నతనం నుండి దొరల, భూస్వాములకు వ్యతరేకంగా పోరాడి కూలీ,నాలి జనాన్ని



కూడగొట్టి ఉద్యమాలు నిర్మించి , పేదలకు భూములు పంచారని గుర్తు చేశారు.ఓర్వలేని శత్రువులు గురవయ్యను 70 ఏండ్ల వయస్సులో అతిదారుణంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో నేటికి పేదలకు ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలివ్వాలని, ఇంటి స్థలం లేని వారికి 150 గజాల స్థలం కొనివ్వాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధికి నిధులు కోత విధించడం అన్యాయమన్నారు.ప్రజలు భవిష్యత్ కోసం ఎల్ఐసీలో దాచుకున్న రూ.కోట్ల సొమ్మును ఆధాని కంపెనీలలో పెట్టడం వల్ల షేర్లు పడిపోయి నష్టాలొచ్చి రూ.8 లక్షల కోట్లు నష్టపోయారన్నారు. బీజేపీ పాలనలో ప్రజలకు జరిగిన మేలు ఏమి లేదని, కీడు తప్ప మేలు లేదని విమర్శించారు.రానున్నకాలంలో పేద ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలపై పోరాటం చేస్తామని అప్పుడే గురవయ్య ఆశించిన ఆశయాలు నెరవేర్చిన వాళ్లమవుతామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టియాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, వేల్పుల వెంకన్న, ప్రజాసంఘాల నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వల్లపుదాసు సాయికుమార్, మామిడి సుందరయ్యమడ్డి అంజిబాబు,పందిరిసత్యనారాయణ రెడ్డి, బోళ్ల నాగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15 నుండి 17 వరకు హౌరాలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు

- ఆల్ ఇండియా కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ - భువనగిరి

ఈనెల 15 నుండి 18 వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని హౌరా పట్టణంలో నిర్వహిస్తున్న అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు . దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కార్మికుల జీవన భద్రత కోసం పార్లమెంట్లో సామాజిక భద్రత చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని , సాగులో ఉన్న ప్రతి ఒక్కరికి పోడుహక్కు పట్టాలు ఇవ్వాలని , దేశవ్యాప్తంగా ఉన్న మిగులు భూములను పేదలకు పంచాలని దేశవ్యాప్త పోరాటాలకు బెంగాల్ రాష్ట్రంలోని హౌరా లో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభలు వేదిక



కానున్నాయని తెలిపారు. దేశ జాతీయ స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం నుండి వచ్చే ఆదాయం ఎక్కువన్నారు. వ్యవసాయరంగ ఉత్పత్తులలో ప్రధాన పాత్ర పోషిస్తున్న వ్యవసాయ కార్మికులుగా ఉన్నటువంటి దళితులు , గిరిజనులు, వృత్తిదారులు ఎలాంటి సామాజిక భద్రత లేకుండా అభద్రతాభావంలో బతుకుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి కూడు, గుడ్డ , నివాసం, జీవన భృతి కల్పించే బాధ్యతను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే విధంగా పార్లమెంటు లో సమగ్ర శాసనం తీసుకురావాలని డిమాండ్ చేశారు. 17న జరిగే బహిరంగసభలో కేరళ ముఖ్యమంత్రి పిన్నరై విజయన్ , అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు విజయ రాఘవన్, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పాల్గొంటారని తెలియజేశారు.

రాజీమార్గమే ఉత్తమం



- జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్

నవతెలంగాణ రామన్నపేట

క్షణికావేశంలో జరిగిన ఘర్షణలను ఉత్తమమైన రాజీమార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్ అన్నారు. శనివారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో మెగా లోక్ ఆధాలాత్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల హన్మంత్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజి మార్గమే రాజా మార్గమన్నారు. రాజి మార్గం ద్వారా కక్షి దారులు సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, ధనాన్ని వృధా చేసుకోవద్దని ఆయన తెలిపారు. రాజీమార్గం అనుసరించడం ద్వారా ఇరు వర్గాల మధ్య స్నేహ సంబంధాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అస్సోసియేషన్ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, లోక్ అదాలత్ మెంబెర్స్ యాదాసు యాదయ్య, నోముల స్వామి, న్యాయవాదులు పాల్వంచ జాగత్తయ్య, మామిడి వెంకట్ రెడ్డి, దంతురి సత్తయ్య పి పి ఖాజా, కోర్ట్ సూపరిండెంట్ భవాని, కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



26న రెడ్ల ఆత్మీయ సభను విజయవంతం చేయాలి

- రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల ఉప్పల్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 26న నెమ్మికల్ దండు మైసమ్మ వద్ద ఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే రెడ్ల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం స్థానిక శ్రీలక్ష్మీగార్డెన్స్‌లో ఆత్మీయ సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.రెడ్డి కార్పొరేషన్ సాధన లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 12 సభలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా నెమ్మికల్‌లో ఈనెల 26న రెడ్ల ఆత్మీయ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.5000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు.నిరు పేదరెడ్డి విద్యార్థులకు విదేశీ విద్యానిధి తోడ్పాటు అందించి రెడ్డి గురుకులాలు ఏర్పాటు చేయాలని కోరారు.60 ఏండ్లు నిండిన ప్రతి రెడ్డి రైతుకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నెల 26న జరిగే సభకు రెడ్డి కులస్తులు అధికసంఖ్యలో హాజరై విజయవంతంచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులు సురకంటి నర్సిరెడ్డి, గోదాలరంగారెడ్డి, పగిళ్ల గన్నారెడ్డి, యానాలరాంరెడ్డి, దొంతిరెడ్డి సైదిరెడ్డి, గుంటకండ్ల ముకుందరెడ్డి, వెన్న వెంకటరెడ్డి, యానాల ప్రతాప్‌రెడ్డి, మద్ది సుధాకర్‌రెడ్డి, సపిడీ సైదిరెడ్డి, నాతాలకృష్ణారెడ్డి, సూరం అనిల్‌రెడ్డి, కుంచాల శ్రీనివాస్‌రెడ్డి, మారం వెంకట్‌రెడ్డి, ఎలిపెద్ది మల్లారెడ్డి,దండ అరవిందరెడ్డి, కాసర్ల సురేందర్‌రెడ్డి, కొల్లు వెంకటరెడ్డి, దేవరంపల్లి జయశంకర్‌రెడ్డి, పన్నాల జాన్‌రెడ్డి, కొత్తపల్లి భరత్‌రెడ్డి,జమాండ్ల సత్యనారాయణరెడ్డి, కుంచారపు వెంకట్‌రెడ్డి, గార్లపాటిరంగారెడ్డి, గార్లపాటి లింగారెడ్డి, పన్నాలసైదిరెడ్డి, పార్టీ మహేందర్‌రెడ్డి, ఎల్లు మహిపాల్‌రెడ్డి, కళ్ళెం వెంకట్‌రెడ్డి, రెడ్డి బంధువులు పాల్గొన్నారు.



కోమటిరెడ్డికి మతిభ్రమించింది

- ఏనాడు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదు
- వచ్చే ఎన్నికల్లో అన్నదమ్ములకు తగిన గుణపాఠం తప్పదు
- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మతిభ్రమించిందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత 20 ఏండ్లుగా ఎమ్మెల్యేగా ఉండి మంత్రిగా పదవులు అనుభవిస్తూ ఏనాడు నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకోని వెంకరెడ్డి నేడు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి తన కంటికి కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయం ప్రగతి భవన్ ప్రతిభను పేల్చివేయాలని బహిరంగంగా ప్రకటిస్తూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కళాశాలకు, ఆస్పత్రులకు కేటాయించాలని వాక్యాలు చేయడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం అనేది ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వం ముఖ్యమంత్రి కార్యాలయం ఉంటుంది ఆ మాత్రం ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడడం చూసి జనాలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. మీ 20 ఏళ్ల పాలనలో ఏనాడు ప్రజల బాగోగులు పట్టించుకోకుండా మీ స్వలాభాల కోసం వాగ్దానాలు గాలికి వదిలేసి మీ అధినాయకుల అడుగులకు మడుగులు ఎత్తుతు అభివృద్ధిని గాలికి వదిలేసిన నేతలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ హాస్పిటల్ దీటుగా అభివృద్ధి చేస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు 3 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చి వాటిని ప్రారంభించి మూడు సంవత్సరాలు కావస్తున్న కోమటిరెడ్డి ఈ విషయం తెలుసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నల్లగొండనీ దత్తత తీసుకుంటానని ఇచ్చిన హామీకి ఎక్కువ నిధులు కేటాయించి నల్గొండని అన్ని విధాలుగా సుందరీకరిస్తున్న విషయం వాస్తవం కాదా అని తెలిపారు. మీరు ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న నల్లగొండ జిల్లాకు ఐటి హబ్‌ను ఏర్పాటు చేయలేకపోయినా నేడు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి మా కేటీఆర్ నల్లగొండ జిల్లా కేంద్రానికి ఐటీ హబ్ శంకుస్థాపన చేసి నేడు యుద్ధ ప్రాతిపదికన భవన నిర్మాణం జరుగుతుందని, అది కొద్ది రోజుల్లోనే ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగా అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్జీ డిగ్రీ కళాశాలకు నూతన భవనాన్ని కూడా శంకుస్థాపన చేసి భవన నిర్మాణం తుది దశకు చేరుకుందని గుర్తు చేశారు. మీ సోదరులు తలా ఒక పార్టీలో ఉంటూ పుటకో మాట రోజుకో వేషం వేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే గతంలో లాగానే రానున్న రోజుల్లో కూడా ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఇకనైనా మీ కుటిల బుద్ధిని మార్చుకొని మీరు ప్రభుత్వానికి, నల్లగొండ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇచ్చి గౌరవాన్ని కాపాడుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మండల మాజీ ఎంపీపీ నారా బోయిన బిక్షం యాదవ్, పార్టీ నాయకులు పోలే వెంకటాద్రి, ముక్కమల్ల వెంకన్నయాదవ్ , నారీ నరసింహ, ఎస్‌కే.లతీఫ్, కర్నాటి మల్లేష్, కట్టా శ్రీనివాస్, కంచర్ల శ్రవణ్‌గౌడ్, కొండాపురం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన దళిత కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ- వలిగొండ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన దళిత కుటుంబాలన్నిటికీ దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో ఇంటింటి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగిలిపాక గ్రామం నుండి తుర్కపల్లి వరకు , సర్వపల్లి వరకు మూడు కిలోమీటర్ల మేరకు మెటల్ రోడ్డుగా ఉన్న రోడ్డును బీటీ రోడ్డుగా వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డుపై నీళ్లు నిలుస్తున్నాయని అండర్ గ్రౌండ్ డ్రెయినేజీని



కాలనీ మొత్తం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, శాఖ కార్యదర్శి గుండెపురి నరసింహ,జక్క రాఘవరెడ్డి,మొగిలి పాక జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆత్మహత్య చేసుకోబోయిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

నవతెలంగాణ -బీబీనగర్

కుటుంబ సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకోబోయిన వ్యక్తిని పోలీసులు కాపాడిన సంఘటన శనివారం మండల కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బీబీనగర్ పట్టణానికి చెందిన లంక సుబ్రహ్మణ్యం (48) ఆర్థిక, కుటుంబ సమస్యలతో సతమాతం అవుతున్న నేపథ్యంలో సమస్యలు తన చావు తోనే పోతాయి అనిభావించి బీబీనగర్ రైల్వే ట్రాక్ పై చేరుకోవడంతో కుటుంబ సభ్యుల తెలిపిన సమాచారంతో పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది హరి, సతీష్, నరేష్ హుటాహుటిన సుబ్రహ్మణ్యం ఉన్న ప్రాంతానికి చేరుకొని అతనిని కాపాడినారు, అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించి భువనగిరి రూరల్ సిఐ వెంకటయ్య,ఎస్ఐ సైదులు, సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులు అప్పజెప్పారు. సందర్భంగా సిఐ,ఎస్ఐ లు మాట్లాడుతూ సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి తప్ప ఆత్మహత్య శరణ్యమే అని ఎవరు భావించకూడదని తెలిపారు.

కేసుల రాజీతో స్నేహపూర్వక వాతావరణం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

లోక్ అదాలతో కక్షిదారులు కేసులు రాజీ చేసుకోవడం ద్వారా వారి మధ్య ఉన్న శత్రుత్వ భావం తొలగిపోతు ందని,స్నేహపూర్వక సంబంధాలు పెంపొందుతాయని సీనియర్ సివిల్ జడ్జి జిట్ట శ్యామ్‌కుమార్ అన్నారు.శుక్రవారం కోర్టులో జరిగిన జాతీయ మెగా లోక్‌అదాలత్ సందర్భంగా కక్షిదారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. క్షణికావేశంలో చట్టాన్ని చేతిలోకి తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం మూలంగా చాలామంది కేసుల్లో ఇరుక్కుంటున్నారన్నారు.లోక్‌అదాలత్‌కు రాజీ చేసుకున్న కేసులకు కోర్టుకు చెల్లించిన ఫీజులు తిరిగి కక్షిదారులకు ఇస్తారన్నారు. జూనియర్ సివిల్ జడ్జి సాకేత్‌మిత్ర మాట్లాడుతూ లోక్‌అదాలతో జారీ కాబడిన అవార్డులపై ఆపిల్ చేసుకునే అవకాశం లేదన్నారు. భవిష్యత్‌లో ఎప్పుడైనా ఈ అవార్డును ఉపయోగించుకోవచ్చన్నారు.కోర్టుల్లో పేరుకుపోయిన పెండింగ్ కేసులను తగ్గించినట్టవుతుందన్నారు.లోక్ అదాలత్ రాజీపడడం వల్ల బ్యాంక్ అప్పుల్లో రాయితీ పొందొచ్చన్నారు.శనివారం జరిగిన లోక్‌అదాలత్‌లో 39 క్రిమినల్ కేసులు, 17 సివిల్ కేసులు,1298 జరిమానాలపై రూ.10.50 లక్షలు బ్యాంకులకు చెల్లించాల్సిన రూ.4.47 లక్షలు పరిష్కారమయ్యాయన్నారు.ఈ కార్యక్రమంలో లోక్‌అదాలత్ సభ్యులు కమతం నాగార్జున, కొట్టు సురేష్,న్యాయవాదులు డి.నారాయణరెడ్డి, వూదరి యాదగిరి, సీహెచ్.మహేష్, కాలువ శ్రీనివాసరావు,చల్ల కృష్ణయ్య, రవిబాబు, మీసాల అంజయ్య, చక్రాల వెంకటేశ్వర్లు,ఎమ్మెస్ రాఘవరావు, యాదగిరి,వి.అంజయ్య,పి.వెంకట్‌రెడ్డి, వెంకటేష్,లతీఫ్, శంకర్‌నాయక్, సీఐ రామలింగారెడ్డి, ఎస్సై వెంకట్‌రెడ్డి, పారా లీగల్ వాలంటీర్స్ ఖాశీం, నాగలక్ష్మీ, లత, సాయమ్మ, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుట్ట బస్టాండ్‌ను యథావిధిగా కొనసాగించాలి



యాదగిరిగుట్ట: యాదగిరి గుట్ట పట్టణంలో ప్రస్తుతం ఉన్న బస్టాండ్ ను యథావిధిగా కొనసాగించి బస్టాండ్ వద్ద అన్ని బస్సులను ఆపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, కాంగ్రెస్ ఆలేర్ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్యడిమాండ్ చేశారు.శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో బస్టాండ్ విషయంపై ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని బస్టాండ్ ఆధారంగా వందల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయన్నారు.గత పది రోజులుగా పట్టణంలోని బస్టాండ్ వద్ద బస్సులు ఆపకపోవడంతో పట్టణ ప్రజలు భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కాలినడకన వెళ్లే భక్తులకు మెట్ల దారిన వెళ్లే భక్తులకు ప్రస్తుత బస్టాండ్ సౌకర్యంగా ఉందన్నారు.బస్టాండ్ ఇక్కడినుంచి తరలించడం వల్ల పట్టణం లోని 90శాతం ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు.పట్టణంలోని బస్టాండ్ ను యథావిధిగా కొనసాగించడానికి ప్రజలందరినీ ఐక్యం చేసి ఐక్య కార్యాచరణ ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యులు పేరబోయిన పెంటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ధర్మకర్త గౌళికార్ అశోక్,జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లేం కృష్ణ,సింగల్ విండ వైస్ చైర్మన్ ఆంజనేయులు ,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మంద శంకర్ ,అఖిలపక్షం నాయకులు బబ్బూరి శ్రీధర్ ,ముక్కర్ల మల్లేశం ,అనిల్ ,గడ్డం చంద్రం ,మహేందర్ ,మిర్యాల కృష్ణ ,మున్నూర్ పాష ,అభిలాష్ కంబాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



అనుమానాస్పద స్థితిలో ఉపాధ్యాయుని మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. వివరాలు పరిశీలిస్తే... జంజూ నాయక్ (42) మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్ళ పాడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. కాగా శనివారం ఇంటి ఆవరణలో పడి మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ఐను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-కొండమల్లపల్లి

కొండమల్లేపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వీరబాబుకు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అందుగుల తిరుపతయ్య, మండల కోఆర్డినేటర్ వసుకుల విజయ్, కోటయ్య, సంపత్ ,సాయి, తదితరులు పాల్గొన్నారు.



కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం

నవతెలంగాణ-మర్రిగూడ



కౌలు రైతులను తక్షణమే గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం అన్నారు. శనివారం మర్రిగూడ మండల పరిధిలోని ఇందుర్తి, మేటి చందాపురం, తమ్మడపల్లి , తిరగండ్లపల్లి గ్రామాలలో కౌలు రైతుల సమస్యల పైన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను విస్మరిస్తుందని, కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించి, గుర్తింపు కార్డులు, రుణమాఫీ, బ్యాంకు రుణాలు, రైతుబంధు లాంటి రైతులకు ఇచ్చే సంక్షేమ పథకాలన్నీ కౌలు రైతులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరగండ్లపల్లి గ్రామంలో 162, తమ్మడపల్లిలో 68 మంది కౌలు రైతులు ఉన్నారని, వారు ప్రధానంగా వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. రైతుబంధు మాదిరిగా భూమిలేని కౌలు రైతులందరికీ కౌలు బంధు పథకం అమలు చేయాలన్నారు. ఇన్పుట్ సబ్సిడీ కింద కౌలు రైతులకు క్రిమిసంహారక మందులు, విత్తనాలు ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేయాలని, భూమిలేని కౌలు రైతులకు మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు ఉప్పునూతల వెంకటయ్య, నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, జంగారెడ్డి, కాగు వెంకటయ్య, కే. రాజయ్య, ఆయిలి కృష్ణయ్య, ఆయిలి సోమయ్య, నాగిళ్ల ఫకీర్, వడ్లకొండ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ సమావేశాలను జయప్రదం చేయాలి

- రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

నవతెలంగాణ-నల్లగొండ



ఫిబ్రవరి 14, 15 తేదీలలో నల్లగొండ పట్టణంలో జరిగే డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. శనివారం పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవనంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డీవైఎఫ్ఐ యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలపైన నిరంతరం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో పోలీస్ ఎస్ఐ కానిస్టేబుల్ పరీక్షల్లో అభ్యర్థులకు జరిగిన అన్యాయంపై దశలవారీగా పోరాటం చేసి విజయం సాధించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా అనేక సమస్యలపై నిరంతరం డీవైఎఫ్ఐ పోరాటం నిర్వహిస్తుందన్నారు. అట్లాంటి డివైఎఫ్ఐ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలకు నల్లగొండ పట్టణం వేదిక కానుందని తెలిపారు. ఈ సమావేశాలలో రాష్ట్రవ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారని చెప్పారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, జిల్లా నాయకులు గుండాల నరేష్ , కార్లపూడి రాము, పాలాది కార్తిక్, బిట్టు, రేణుక, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్‌ను బహిష్కరించాలి

- కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు పరుశురాములు

నవతెలంగాణ-మిర్యాలగూడ



దళితుల ముసుగుల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అగౌరపర్చిన ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకుడు హమర ప్రసాద్‌ను దేశం నుండి బహిష్కరించాలని అతనిపైన రాజా ద్రోహం కేసు పెట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశరాములు డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అతని అరెస్టు చేసి జైల్లో పెట్టినంత మాత్రాన ఆయన బుద్ధి మారదన్నారు. భారతదేశంలో హక్కులకై మాట్లాడితే ప్రజా సమస్యలపైన మాట్లాడితే కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల మీద, పౌర హక్కుల నాయకుల పైన దేశద్రోహం కేసు పెట్టి ఎంతో మందిని జైలులో పెట్టారని గుర్తు చేశారు. ఈ దేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన ఒక పుస్తకాన్ని చూపిస్తూ హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని చెప్పారు. హమర ప్రసాద్‌పైన దేశద్రోహం కేసు పెట్టాలని కోరారు. దేశంలో ఉన్న విభిన్న కులాలకు విభిన్న మతాలకు నిలయంగా భారతదేశం ఉంది. హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవులు ఈ భారత దేశంలో కలిసిమెలిసి బతుకుతున్నారని చెప్పారు. ఇలాంటి దేశంలో చెదపురుగుల వల్లే దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వం హమర్ ప్రసాద్ లాంటి దేశద్రోహులను అ పార్టీలో ఉంచుకుంటున్నారంటే ఆ పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని మాట్లాడుతారని ప్రశ్నించారు. హమర ప్రసాద్ లాంటి వాడు ఇలాంటి వాక్యాలు చేయడం దేశంలో ఉన్న అంబేద్కర్ వాదులను, దళిత జాతులను కించపరిచినట్టుగా ఉందని తెలిపారు. అంబేద్కర్ పై మాట్లాడిన అమర ప్రసాద్‌పై రాజద్రోహం కేసు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు ధైద దేవయ్య, బొంగరాల వెంకటయ్య, ధైద జనార్ధన్, బొల్లంపల్లి పాపారావు, సైదులు, తక్కలపల్లి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

రూ.10 వేల కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలకు ఇచ్చిన ఉద్యమకారుల కుటుంబాల పాటు జైలుకు వెళ్లిన ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కోరారు. శనివారం మిర్యాలగూడలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో మార్చి 12న హైదరాబాదులో జరగనున్న తెలంగాణ ఉద్యమ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు తీవ్ర నిరాశతో ఉన్నారని తెలిపారు. సంక్షేమ పథకాలలో 20 శాతం ఉద్యమకారులకు కేటాయించాలని, నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వడంతో పాటు ఉచిత బస్సు సౌకర్యం ఆరోగ్య కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగ యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉద్యమకారులను సమరయోధులుగా గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రవీందర్, వీరస్వామి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కే. శ్రీనివాస్ డాక్టర్ రాజు, విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్ బంజారా ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ నాయక్, ఎస్సీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మాదుగుల శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారిణి దూళిపాల కళావతి, అరుణ, సాజ్జీద్ ఖాన్ హఫీజ్,మాగబుల్, జావీద్, మాన్యానాయక్, సైదయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

కాల్వ చివరి భూములకు నీరందించాలి



- అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాల్వ చివరి భూములకు నీరందించాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ కోరారు. శనివారం మండలంలోని రాయినిపాలెం గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. పొలాల వద్దనే అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యుత్ కోతలు విధిస్తూ రైతుల జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ నేడు కరెంట్ కోతలు విధిస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. అప్రకటిత విద్యుత్ కోతలతో తమ పంటను కాపాడుకోవడానికి రైతులు చాలా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారబందీని ఎత్తివేసి కాలువ చివరి భూములకు నీరందించేలా నిరంతరం నీటిని అందించాలని కోరారు. విద్యుత్ కోతల వల్ల పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. రైతు రుణమాఫీ అమలు చేయకపోవడం వల్ల అధిక వడ్డీ భారం రైతుపై పడుతోందని చెప్పారు.ఈ బడ్జెట్లో నిధులు కేటాయించి రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలాగాని వెంకటేష్‌గౌడ్, రాగిరెడ్డి మోహన్‌రెడ్డి, కస్తూరి భాస్కర్, మంద రవి, కాకునూరి రవి, చల్లా రాములు, ఏర్పుల రాములు, కకునూరి శ్రీను, చిలకల శ్రీను, పొలాగాని వెంకటేశ్వర్లు, కాకునూరి రమేష్, పెండెం రవి, పొలాగాని శ్రీను, రాం సైదులు, గజ్జి శ్రీను, నిమ్మల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

భర్తపై... భార్య, కూతుర్లు, బంధువులు దాడి

గ్రామస్తులు అడ్డగింపుతో.. తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఏడు అడుగులు. నడిచి 20 సంవత్సరాలు కాపురం చేసి మనస్పర్ధలు వచ్చాయని.. క్షణిక ఆవేశంతో. కట్టుకున్న వాడిపై తల్లి ఇద్దరు కూతుర్లు మరో ముగ్గురు బంధువులతో కలిసి కళ్ళల్లో కారం చల్లి దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని మాంద్ర గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మండల పరిధిలోని పోతినేని పల్లె గ్రామానికి చెందిన బడుగు వెంకన్న గత కొంతకాలంగా మాంద్ర గ్రామంలో సోలార్ కంపెనీలో పనిచేస్తూ అదే గ్రామంలో నివసిస్తున్నారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్ధలతో మనస్పర్ధలతో తరచు గొడవ పడుతున్నారు ఇదే క్రమంలో శనివారం పక్కా ప్లాన్ ప్రకారం కంపెనీలో ఉన్న వెంకన్నను ఫోన్ చేసి మమ్మీ కడుపునొప్పి లేస్తుందని వెంటనే రావాలని కోరారు. హుటాహుటిన వెంకన్న ఇంటికి చేరుకోవడంతో వెంకన్న పై భార్య ఇద్దరు కూతుర్లతోపాటు బంధువుల అబ్బాయి మరో చౌటుప్పల్ కు చెందిన ఇద్దరు యువకులతో కలిసి దాడి కి పాల్పడ్డారు ఈ సంఘటన ను చుట్టుపక్కల వారు గమనించి వారిని వారించడంతో ప్రాణాపాయం తప్పింది. గ్రామస్తులు ఆ ముగ్గురిని యువకులను పట్టుకోడానికి ప్రయత్నించగా తప్పించుకుని పారిపోయారు. గాయపడిన వెంకన్నను స్థానిక కామినేని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన తీరును పరిశీలిస్తున్నారు.

నకిరేకల్ విద్యుత్ ఏడీఈ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్



వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నామన్న ప్రభుత్వ హామీలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఏడీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు నూనె వెంకటస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు యకాలి శ్రీనివాస్ ముదిరాజ్, బంటు అంజిముదిరాజ్, పోలగోని కుమార్ గౌడ్, కప్పల రాకేశ్ గౌడ్, ఆకారం భిక్షమయ్య, మహమ్మద్ ఖాసీమ్, జిల్లా సత్యం, ఎలిజాల భిక్షం, కోట్ల శ్రీనివాస్ ముదిరాజ్, మాచర్ల అశోక్ , కువాటి మదుయాదవ్, మాగి సైదులు, చెట్టుపల్లి మురళికృష్ణ పాల్గొన్నారు.



రాములమ్మ మృతికి కేవీపీఎస్ సంతాపం

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

కేవీపీఎస్ నల్లగొండ జిల్లా కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున తల్లి పాలడుగు రాములమ్మ(76) అనారోగ్యంతో ఈనెల 9న మరణించారు. శనివారం చందనపల్లిలో ఆమె మరణం పట్ల కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎన్.బాల పీరు సంతాపం తెలిపి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కొమ్ము విజయ్ కుమార్, కేవిపిఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు గాదె నర్సిహ్మ, ఐద్వా నల్లగొండ జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



రాజీ కుదుర్చుకోవడం వల్ల డబ్బు ఆదా

- జిల్లా జడ్జి జగ్జీవన్‌రావు

నవతెలంగాణ-దేవరకొండ

క్షణికావేశంలో జరిగిన తప్పిదాలను రాజీ కుదుర్చుకోవడం వల్ల డబ్బు, సమయం, ఆదావుతోందని జిల్లా జడ్జి జగ్జీవన్‌రావు అన్నారు. మండల న్యాయ సేవా సంస్థ దేవరకొండ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మున్సిఫ్ కోర్టులో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ జూనియర్ సివిల్ జడ్జి పీ.రవీందర్, అదనపు సివిల్ జడ్జి యూ. అజయ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్. రమాశంకర్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



20 నుంచి క్రికెట్ పోటీలు

- కరపత్రం విడుదల చేసిన మున్సిపల్ చైర్మెన్ భార్గవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 20 నుంచి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ మిర్యాలగూడలోని ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, నిర్వాహకులు మహమ్మద్ అతిఫ్‌లు తెలిపారు. క్రికెట్ పోటీల కరపత్రాన్ని శనివారం చైర్మెన్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. టెన్నిస్ బాల్‌తో నిర్వహించే ఈ పోటీల్లో మొదటి బహుమతి ఎస్ఎస్ ఇన్ఫ్రా అధినేత షేక్ సాదిక్ సహకారంతో 60 వేలు, రెండవ బహుమతి ఫేమస్ జులియర్స్ షేక్ అక్రమ్ సహకారంతో 30 వేలతోపాటు కప్ అందించబడుతుందని తెలిపారు. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇవ్వబడుతుందని చెప్పారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ జట్టు పేర్లను 9676376747, 9059828676 నెంబర్లను సంప్రదించి తమ జట్టు పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోహెబ్, నిర్వహికులు ఎండీ. అబ్రార్, ఇర్ఫాన్, లాల్లు, సోను, రఫ్ఘ, జియా తదితరులు ఉన్నారు.



13న జాతీయ రహదారుల దిగ్బంధం

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-కట్టంగూర్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో మాదిగలను 9 ఏళ్లుగా మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఈనెల 13న హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీల వర్గీకరణ చెయ్యకుండా మోసం చేస్తున్న బీజేపీతో తాడో పేడో తెల్చుకోవడానికి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి మాదిగల సత్తా చూపించేందుకు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జి ఆడెపు నాగార్జునమాదిగ, సీనియర్ నాయకులు మేడి ఈదయ్య మాదిగ, కొమిరె స్వామిమాదిగ, చింత శివశంకర్ మాదిగ, జిల్లా తిరుమలేష్ మాదిగ,జిల్లా కో కన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ, నాయకులు బొర్రా మోషమాదిగ, జీడిమట్ల రమేష్ మాదిగ,కత్తుల సందీప్, గ్యార శ్రీనివాస్ మాదిగ, మేడి విజయ్ ఉన్నారు.

హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో టూ కే వాక్

నవతెలంగాణ-దేవరకొండ

హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం టూ కే చిల్డ్రన్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తాటి కోల్ ఎక్స్ రోడ్ నుండి దిండి ఎక్స్ రోడ్ వరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, గిరిజన బాలికల డిగ్రీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామల, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, నీలా రవికుమార్,లాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



కరెంటు కోతలు ఎత్తివేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు శనివారం సీపీఐ(ఎం), రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంటు కోతల వల్ల వరి పొలాలు ఎండిపోయి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పగటిపూట ఆరు గంటలు, రాత్రి వేళల్లో ఆరు గంటలు కరెంటు సరఫరా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక వరి పొలాలు ఎండి పశువులకు మేత వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన కరెంటు ఇవ్వాలని, కరెంటు కోతలు ఎత్తి వేయకపోతే రాజకీయాలకు అతీతంగా రైతులను సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం చిట్యాల విద్యుత్ లైన్ మెన్ సిలివేరు లింగస్వామికి వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, రైతు సంఘం నాయకులు కొలను దశరథ రెడ్డి, లోడె విష్ణుమూర్తి, బెలిజ మల్లయ్య, పెద్దగోని మారయ్య, చిర్రబోయ్న మల్లేష్, మెండె తిరుమలేష్, ఆగు లింగస్వామి జంగిలి యాదయ్య, రూపని బిక్షం, హనుమయ్య,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్రను జయప్రదం చేయండి



- సీఐటీయూ పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని, కార్మికులకు పర్మినెంట్ మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి కార్మికులకు పిలుపునిచ్చారు. పాదయాత్ర సంబంధించిన గోడపత్రులను శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎంతో కాలం నుండి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని కార్మిక సంఘాలు పోరాడుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం రోజుకు కనీసం 178 రూపాయలుగా కనీస వేతనం నిర్ణయించలేదని విమర్శించారు. జీవో నెంబర్ 51 ముందు గ్రామంలో గౌరవప్రదంగా జీవించిన కారోబార్ తో మల్టీపర్పస్ వర్కర్ విధానం సాకుతో పారిశుధ్యం, వీధి దీపాలు, నిర్వహణ, ట్రాక్టర్ నడపడం, చివరకు ప్రజా ప్రతినిధుల ఇంట్లో వ్యక్తిగత పనులు కూడా చేయించుకుంటున్నారని విమర్శించారు. గ్రామపంచాయతీ వర్కర్ల డిమాండ్ల సాధనకై జరిగే ఈ పాదయాత్రలో గ్రామ పంచాయతీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బాబునాయక్, గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ జహీరుద్దీన్, మండల అధ్యక్షులు సి హెచ్ వీరయ్య,కార్యదర్శి బిక్షం, దామరచర్ల ప్రధాన కార్యదర్శి సక్కనపల్లి సైదులు, శోభన్‌బాబు, సైదా, కోటయ్య, నగేష్, శ్రీను రామాంజనేయులు, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో నేడు ఉద్దీపన మెగా జాబ్‌మేళా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యకువకుల కోసం 80 కంపెనీలతో 8 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నేడు నకిరేకల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు బి ఆర్ఎస్ యువజన నాయకులు బింగి మహేష్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం సౌజన్యంతో నిర్వహించనున్న మెగాజాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగంచేసుకోవాలని కోరారు. మెగా జాబ్ మేళాతో నిరుద్యోగ కుటుంబాలలో వెలుగులు నిండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈజాబ్ మేళాకు 4వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకున్న యువతీ, యువకులకు అర్హతను బట్టి ఉద్యోగాలు ఉన్నట్లు చెప్పారు. 15 వేల రూపాయల నుండి లక్ష రూపాయలు వరకు జీతం ఉంటుందని చెప్పారు. దివ్యాంగులకు ప్రత్యేకమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జాబ్ మేళా కొనసాగుతుందని ప్రతి ఒక్కరు చేసుకోవాలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ నెల 14 నుంచి జాతీయ స్థాయి మహిళల కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చింతపల్లి గ్రామంలో దున్న ఇద్దాదాసు ఆరాధనోత్సవాలలో భాగంగా మహిళల జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మెన్ ఎస్కే. అబ్బాస్, కన్వీనర్ కర్తయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని న్యూకిడ్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 14 నుంచి 17వ తేదీవరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్తు దీపాల కాంతిలో డే అండ్ నైట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలకు జాతీయ స్థాయిలో 18 జట్లు పాల్గొంటున్నాయన్నారు. లీగ్ అండ్ నాకౌట్ పద్ధతిలో జరిగే ఈ పోటీలకు ప్రథమ బహుమతి 1,00,000, రెండవ బహుమతి 80,000 మూడవ బహుమతి 60,000, నాలుగవ బహుమతి 50,000, ఐదవ బహుమతి 40,000 లు,ఆరవ బహుమతి 30,000లు,ఏడవ బహుమతి 25,000లు,ఎనిమిదవ బహుమతి 20,000 లు,తొమ్మిదవ బహుమతి 15,000 లు,పదవ బహుమతి 10,000 లు ప్రైజ్ మని, షీల్డులు ఇవ్వటం జరుగుతున్నదని తెలిపారు.

మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ

హాస్పిటల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని ఏఐటీయూసీ, మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్‌ను నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం నిత్యం యూనియన్ అండగా నిలిచి పోరాడుతుందని పేర్కొన్నారు. హాస్పిటల్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, కార్మికులందరి పర్మినెంట్ చేయాలని దేవేందర్‌రెడ్డి కోరారు. కరోనాలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి వీ. లెనిన్, హాస్పిటల్ యూనియన్ అధ్యక్షులు పెరుమాల్ల ఎల్లమ్మ, కార్యదర్శి మేకల యాదగిరి, ఆర్.భగ్యమ్మ, దేవేందర్, సైదాబి, జయమ్మ, మంగమ్మ, నాగమణి, అండాలు, మంగమ్మ, సీత, పద్మ, పావని తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకొని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-నల్లగొండ

ప్రయివేట్ జాబ్ కోసం నార్కట్‌పల్లికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయి పెట్రోల్ పోసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం జిల్లా కేంద్రంలో జరిగింది. వన్టౌన్ సీఐ రౌతు గోపి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన సాయికుమార్ (22) శుక్రవారం ఉద్యోగరీత్యా నార్కట్‌పల్లికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి ఆరోజు మొత్తం ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు నరసింహ స్నేహితులతో అదే రాత్రి నల్లగొండ పట్టణ మొత్తం వెతికారు. ఎలాంటి ఆచూకి దొరకపోవడంతో శనివారం అతని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు 48/23 అండర్ హెడ్ మాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. వ్యక్తి ఫోన్ టవర్ లోకేషన్ ద్వారా విచారణ చేపట్టగా పట్టణంలోని డబల్ బెడ్‌రూమ్ కలెక్టరేట్ వెనుక పక్క థర్డ్ ఫ్లోర్లో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకొని ఉన్నాడు. తన చావుకు ఎవరు కారణం కాదని సూసైడ్ నోట్లో రాశి ఉంది. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

యువత స్వయంఉపాధి మార్గాలు ఎంచుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

యువత స్వయంఉపాధి మార్గాలను ఎంచుకోవాలని ఎంపీపీ కవితరాధారెడ్డి అన్నారు.శనివారం మండలపరిధిలోని నల్లబండగూడెం గ్రామానికి చెందిన గోసు గోపీనాథ్ కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్‌ను స్వయంగా నడిపి ప్రారంభించి మాట్లాడారు.యువత స్వయం ఉపాధిసాధనలో ముందుండాలన్నారు.స్వయంఉపాధి ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రధాన కార్యదర్శి కంచుకంటి గోపి, గ్రామశాఖ అధ్యక్షులు మహమ్మద్ సలీం, గోసు గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



గౌడ జనహక్కుల పోరాట సమితి మండల కార్యదర్శిగా బత్తినిలింగయ్య

నవతెలంగాణ-నూతనకల్

గౌడ జనహక్కుల పోరాట సమితి మండల ప్రధాన కార్యదర్శిగా బత్తిని లింగయ్యగౌడ్ ఎన్నికైనట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్, ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్ తెలిపారు.శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశానికి హాజరై నియామక పత్రం అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్‌ప్రెసిడెంట్ చెవుగాని శ్రీనివాస్, అధికారప్రతినిధి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పులుసు లింగమల్లయ్య, నాయకులు ముగుల్ల వెంకన్న, అనంతుల వెంకన్న, బండపల్లి సాయిలు, తాళ్లపల్లి లింగయ్య, వర్దెల్లి వెంకన్న, బిక్కి ప్రవీణ్, పాల్గొన్నారు.



సంఘాలు న్యాయవాదుల శ్రేయస్సు కోసం పని చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

న్యాయవాదుల సంక్షేమ, శ్రేయస్సు కోసం న్యాయవాదసంఘాలు పని చేయాలని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి శ్యాంసుందర్ అన్నారు.ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం కోర్టులో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ వృత్తిలో మెళకువలు తెలిసేలా న్యాయవాదుల సంఘాలు వర్క్ షాపులు నిర్వహించాలని సూచించారు.కొత్తగా వృత్తిలోకి ప్రవేశించే వారికి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దేవబత్తిని నాగార్జున, సిలివేరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఎస్‌కె.అబ్దుల్‌రహీం,ఏజీపీఎంవీఎస్.శాస్త్రి, సభ్యులు గట్ల నర్సింహారావు, పాష, కాకర్ల వెంకటేశ్వరరావు, దొడ్డ శ్రీధర్, కోడూరు వెంకటేశ్వరరావు, సెగ్గెం వెంకటచలం, చెన్నా బాలయ్య, ఆవుల మల్లికార్జునరావు, సామ నవీన్, తాటి మురళీ పాల్గొన్నారు.



లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్

నవతెలంగాణ-కోదాడరూరల్



సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు లోక్‌అదాలత్‌లు ఉపయోగ పడతాయని, లోక్‌అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్ అన్నారు.జాతీయ మెగాలోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా శనివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు.లోక్‌అదాలత్ వల్ల కక్షిదారులకు సమయం, ధనం ఆదా అవుతాయన్నారు.రాజీమార్గమే రాజమార్గమన్నారు.లోక్ అదాలత్ కార్యక్రమం ఉద్దేశం ఇదేనన్నారు.రాజీ పడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీ చేసుకొని ప్రశాంతవాతావరణం నెలకొల్పాలన్నారు.ఈ సందర్భంగా పలు కేసులు పరిష్కారమయ్యాయన్నారు.ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జునరావు, ఉపాధ్యక్షుడు ఎస్‌కె.అబ్దుల్‌రహీం, ప్రధానకార్యదర్శి సిలివేరు వెంకటేశ్వర్లు, ఏజీపీఎం వీఎస్ శాస్త్రి, లోక్ అదాలత్ సభ్యులు అక్కిరాజు యశ్వంత్, సీతారామరాజు, సీనియర్ న్యాయవాదులు నాగుబండి కృష్ణమూర్తి, గట్ల నర్సింహారావు, ఉయ్యాల నర్సయ్య,ఎస్‌కె.నజీర్, జానిపాషా, శరత్‌కుమార్, గంధం కోదండపాణి, కోడూరు వెంకటేశ్వరరావు,డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, సీఐ శివశంకర్, పలువురు ఎస్‌ఐలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ షర్మిల పార్టీ మహిళా అధ్యక్షురాలుగా యశోధరెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణ నివాసి అయిన మర్రి యశోధరెడ్డిని వైఎస్ఆర్ షర్మిల జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఎన్నుకున్నట్టు ఆ పార్టీజిల్లా అధ్యక్షుడు జల్లేపల్లి వెంకటేశ్వర్‌రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె శనివారం మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

రాములు ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-మునగాల

రాములు ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మామిడిరాములు సంస్మరణ సభ శనివారం కొక్కిరేణిలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి రాములు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తని కొనియాడారు.పార్టీ కోసం అంకితభావంతో పనిచేసి గ్రామంలో ప్రజల మన్ననలు పొందారని చెప్పారు.పుట్టిన ప్రతి వ్యక్తి గిట్టక తప్పదని,బతికనంత కాలం ప్రజలకు చేసిన సేవలే చిరకాలం గుర్తు ఉంటాయన్నారు.రాములు మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటన్నారు.గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మిట్టగణుపుల సైదులు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య,వట్టెపుసైదులు,పార్టీ కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు వీర్ల రమేష్, గ్రామ మాజీ సర్పంచులు రావులపెంట వెంకన్న, వక్కావంతుల ప్రభాకర్‌రావు, మండల కమిటీ సభ్యులురేఖ లింగయ్య, ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం,గల్లా సుధాకర్,బీఆర్ఎస్ గ్రామనాయకులు దేవర నర్సయ్య, నందిగామ చిన్నరాములు, సీనియర్ నాయకులు పోటు పుల్లయ్య, రిటైర్ హెచ్‌ఎం పోటు నర్సింహారావు, యానాల సోమయ్య, నిడిగొండ శంభయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పోరాటాలతో గురవయ్య ఆశయాలు సాధిద్దాం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రజా పోరాటాలతో గురవయ్య ఆశయాలు సాధిద్దామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.ఆ పార్టీ ఉమ్మడి తుంగతుర్తి, సూర్యాపేట డివిజన్ కార్యదర్శిగా పనిచేసిన ధనియాకుల గురవయ్య 24 వర్ధంతిని మండలపరిధిలోని నాగులపాటిఅన్నారం గ్రామంలో నిర్వహించారు.గుర్వయ్య చిత్రపటానికి ఆయన సతీమణి లక్ష్మమ్మ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ గురవయ్య ప్రజాపోరాటాలను తటుకోలేక 1999 ఫిబ్రవరి 11న సూర్యాపేటలో కాంగ్రెస్ హంతక మూట అతి కిరాతకంగా దారి కాసి హత్య చేసిందన్నారు. ఆయన చనిపోయి 24 ఏండ్లవుతున్నా నేటికి ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నా మన్నారు. గురవయ్యను చంపిన దుర్మార్గులు సాధించిందేమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, నాయకులు వెంకటేశ్వర్లు, సత్యం, వెంకన్న, శ్రీను, సైదులు, వెంకన్న సతీష్, భిక్షం, రాఘవరెడ్డి పాల్గొన్నారు.



సోమప్ప జాతరకు ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-నేరేడుచర్ల

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా చారిత్రాత్మక సోమప్ప శ్రీ సోమేశ్వర ఆలయంలో ఈనెల 18న జరగనున్న జాతర ఏర్పాట్లు నేరేడుచర్ల ఎస్‌ఐ నవీన్‌కుమార్ శనివారం పరిశీలించారు.మహాశివరాత్రి సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా నలుమూలల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఆలయ చైర్మెన్ రాచకొండ శ్రీనివాసరావు తెలిపారు.అనంతరం వాహనపార్కింగ్ స్థలాన్ని పరిశీలించి సూచనలు తెలిపారు.భక్తుల దర్శనానికి క్యూలైన్ నిర్వహణ దుకాణ సముదాయాల ఏర్పాటుకు స్థలపరిశీలన చేసి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో చిల్లేపల్లి సహకారం సంఘం చైర్మెన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, వస్కుల సుదర్శన్, పెండెంసైదులుగౌడ్, సైదానాయక్, తదితరులు పాల్గొన్నారు.



పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీపరిధిలోని 11వ వార్డుకు చెందిన మోదుగు.లింగారెడ్డి తండ్రి మోదుగు సోమిరెడ్డి ఇటీవల మృతి చెందడంతో శనివారం వారి నివాసంలో చిత్రపటానికి తిరుమలగిరి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్ నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగయ్య బర్ల వెంకన్న,కొమ్మినేని ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

సూర్యాపేటరూరల్ :ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని హుస్నాబాద్ మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి, కమలాపూర్ కోఆర్డినేటర్ శనిగారపు రవీందర్ మాదిగ డిమాండ్ చేశారు.మున్సిపల్‌పరిధిలోని శనివారం ఎనిమిదో వార్డు కుసుమవారిగూడెం గ్రామంలో ఈనెల 13న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన జాతీయ రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయడంపై సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోమాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపట్ల కృష్ణమాదిగ ,వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్ కుర్రినాగయ్యమాదిగ, వలపట్లఉపేందర్ మాదిగ,పడిదల సోమయ్య మాదిగ, వలపట్ల నాగయ్యమాదిగ, వలపట్ల రమేష్ మాదిగ, మొండికత్తి మురళిమాదిగ, మేదరిసైదులుమాదిగ, బండారి వెంకన్నమాదిగ, వలపట్ల ప్రవీణ్‌మాదిగ,వలపట్ల సోమయ్యమాదిగ పాల్గొన్నారు.

కీలుకాని సోమయ్య ఆశయసాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జునరెడ్డి

నవతెలంగాణ-మోతె

కీలుకాని ఆశయసాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపు నిచ్చారు.శనివారం మండలపరిధిలోని లాల్‌తండా ఆవాసం కీలుకానినగర్‌లో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన పదో వర్ధంతి నిర్వహించారు ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడారు.ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటంలో సిరికొండ గ్రామం ప్రముఖ పాత్ర పోషించిందన్నారు.ఆ గ్రామంలో పుట్టిన సోమయ్య పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు.తన జీవితాంతం ఈ ప్రాంతంలో రైతులు, కూలీలు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నీతి,నిజాయతీగా పని చేశారని కొనియాడారు.అనేక కష్టనష్టాలు, దాడులు, నిర్బంధాలు ఎదుర్కొన్నా చివరి వరకు పార్టీలో కొనసాగుతూ ఎంతో కృషి చేశారన్నారు.నేటి వరకు ఆయన వారసత్వాన్ని యువత ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.దేశ ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఐక్యంగాఉన్న దేశ ప్రజల మధ్య మతవిధ్వంసాలను రెచ్చగొడుతూ దేశ ఐక్యతకు భంగం కలిగిస్తుందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఆటలకు అడ్డుకట్ట వేసే శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు.అంతకుముందు సోమయ్య స్మారక స్థూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సోమయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సోమయ్య కుమారుడు పార్టీ మేడ్చెర్ల జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహారావు, మండల కార్యదర్శి ఎం.గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కంపాటి శ్రీను,కిన్నెర పోతయ్య, కె.సత్య నారాయణ,నాగ మల్లయ్య, గుంటగాని ఏసు ,బూడిద లింగయ్య, రేపాల వెంకన్న,లాల్‌తండా మాజీ సర్పంచ్ గౌని రమణ,గోపాల్, లాల్‌తండా ఎంపీటీసీ లలితా భాస్కర్,బి. ఝాన్సీబాబు నాయక్,బీఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు బానోతు దేవ్లా, బీఆర్ఎస్ మండల నాయకులు కీలుకాని వెంకన్న, సోమయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మల్లు నాగార్జున్‌రెడ్డి



భోగ్‌బండార్‌ను ఘనంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-మఠంపల్లి

సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భగా భోగ్ భండార్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవాలని వివిధ పార్టీలకు చెందిన గిరిజన నాయకులు గిరిజనులకు పిలుపునిచ్చారు.శనివారం మండలకేంద్రంలో వివిధ గిరిజన సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.ఈ నెల 15 వ తేదీన మండలకేంద్రంలో జరిగే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ భోగ్ భండార్ కార్యక్రమాన్ని వివిధ తండాల నుండి గిరిజన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భూక్యా పాండునాయక్, గిరి, బాణోతు వెంకట్రామ్‌నాయక్, మాలోతు బాలునాయక్, సౌదసోత్ భిక్షంనాయక్, బాణోతు రంగనాయక్, భూక్యా శివాజీరాథోడ్,భూక్యాగోవింద్‌నాయక్, భూక్యా నాగరాజునాయక్ పాల్గొన్నారు.





నేషనల్ ఛాంపియన్‌షిప్ క్రీడాపోటీలకు సంజన, శ్రీలక్ష్మీ ఎంపిక

- దాతల సహాయం కోసం ఎదురుచూపు

నవతెలంగాణ-కోదాడరూరల్

నేషనల్ ఛాంపియన్షిప్ క్రీడా పోటీలకు సంజన శ్రీలక్ష్మీలు ఎంపిక కావడంతో గ్రామస్తులు శనివారం అభినందించారు.ఈ సందర్భంగా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన ఏలుగూరి శ్రీలక్ష్మి కబడ్డీలో, గాదె సంజన వాలీబాల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 17న మధ్యప్రదేశ్‌లో నిర్వహిస్తున్న ఆరో యూత్ గేమ్స్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌కు సెలక్టయినట్టు ఎస్‌వీజేసీ ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ కరీంనగర్ చెందిన కోచ్ గాదె వేణుగోపాల్ (నాని)తెలిపారు.అనంతరం నేపాల్‌లో ఈనెల 24 నుండి నిర్వహించే యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో కూడా ఇరువురు అర్హత సాధించినట్టుగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ సంజనాను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

ఆర్థిక ఇబ్బందులు : క్రీడలలో మంచి ప్రతిభ కనపరుస్తున్న శ్రీలక్ష్మీ సంజన ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి.ఈనెల17న మధ్యప్రదేశ్‌కు వెళ్లేందుకు సుమారు 20వేలకు పైన డబ్బులు అవసరం ఉండడంతో, మట్టిలో మాణిక్యాలు లాంటి విద్యార్థినులు క్రీడలలో రాణిస్తూ మన రాష్ట్ర తరపున మంచి ప్రతిభ కనబరిచేందుకు సిద్ధంగా ఉన్నా ఆర్థికంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.దాతలు ఎవరైనా ఉంటే సహాయం చేయాలంటూ వేడుకుంటున్నారు.



నీరందక ఎండిపోతున్న పంటపొలాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

సాగర్ నీరందకపోవడంతో పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని, ఈసారి పంట చేతికి వస్తుందో రాధమోనని ఆందోళన చెందుతున్నామని అనంతగిరి మండలం ఖానాపురం, లక్ష్మీపురం రైతుల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఖానాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 50/39 లో గల సుమారు 45 ఎకరాలు పంట పొలాలు పూర్తిగా నీరందక ఎండిపోతున్నాయన్నారు.సాగర్ ఎడమకాలువ నీటిని కొద్ది మోతాదులో వదిలినప్పటికీ నడిగూడెం మండలకేంద్రంలో కాలువ మరమ్మతుల వలన చివరిపంట పొలాల వరకు చేరుకోకపోవడంతో పంటలు ఎండుతున్నాయన్నారు.ఇదే విషయమై సంబంధిత ఎన్నెస్పీ ఏఈని ఫోన్ ద్వారా రైతులు సంప్రదించినప్పటికీ స్పందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చొరవ తీసుకొని పంట పొలాలకు నీరందేలా చూడాలని స్థానిక రైతుల వేడుకుంటున్నారు.

ఎన్ఈపీ,సీపీఎస్‌ను రద్దు చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

ఉద్యోగ ఉపాధ్యాయుల నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు.అలాగే నూతన విద్యా విధానాన్ని రద్దుచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ రెండు అంశాలని రద్దు చేయాలని ఫిబ్రవరి 24 తేదీన ఎస్‌టీఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే చలో పార్లమెంట్ (ఢిల్లీ)ను విజయవంతం చేయాలని ఆయన ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య, ప్రధానకార్యదర్శి ఎస్.అనిల్ కుమార్,పి.శ్రీనివాస్‌రెడ్డి,కె.అరుణభారతి,జి.వెంకటయ్య,ఎస్. కే.సయ్యద్, సీహెచ్.వీరారెడ్డి, బి.పాపిరెడ్డి, వి.రమేష్, బి.ఆడమ్, పి.అనిల్‌కుమార్,టీపీ జనార్దన్‌రావు, చిలక రమేశ్, జె.క్రాంతిప్రభ, డి.శ్రీని వాసాచారి, డి.లాలు, రాంపల్లిశ్రీను, రమావత్ రమేష్,ఏలే.శీనయ్య, ఎస్.సైదా, డి.బాలాజీ, సుంకరి.అనిత, బి.అక్కయ్యబాబు, దామళ్ల. నరేందర్, బి.పిచ్చయ్య, ఎం.రవీందర్, బంధ్ల.రమేష్,రాంజి పాల్గొన్నారు.



జాతరను విజయవంతం చేసిన వారందరికి ధన్యవాదాలు

- పెద్దగట్టు ట్రస్ట్ బోర్డు చైర్మెన్ కోడి సైదులుయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

పెద్దగట్టు జాతరను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలని శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు ట్రస్ట్ బోర్డు చైర్మెన్ కోడి సైదులుయాదవ్ తెలిపారు.శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగిన శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు.జాతర విజయవంతం కావడానికి పెద్దగట్టు పాలకవర్గానికి వెన్నుదన్నుగా నిలిచిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి, కలెక్టర్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్‌కేశవ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, డీఎస్పీ నాగభూషణం, సూర్యాపేట రూరల్ సీఐ సోమ్‌నారాయణసింగ్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ, వైద్యఆరోగ్యశాఖ, అన్ని శాఖల అధికారులు,సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



అర్హులందరికీ ఇండ్లు, స్థలాలు మంజూరు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, స్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇండ్లు, స్థలాలు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కోసం మండలవ్యాప్తంగా నాలుగేండ్లుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికి ప్రభుత్వం అధికారులు నిమ్మకు నీరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.మండలంలోని బూరుగడ్డ (మాసారం) గ్రామంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పూర్తయి ఏండ్లు గడుస్తున్నా పంపిణీ చేయడం లేదని విమర్శించారు.సీతారామాపురంలో అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.ఇండ్ల స్థలాలకు వెంటనే పట్టాలిచ్చి పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు.సొంత స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం డబ్బులు ఇస్తామని ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి స్థలం ఉన్న వారికి రూ.3 లక్షలు ఇస్తామని ప్రకటించారన్నారు.ప్రభుత్వం తక్షణమే పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చింత కుంట్ల వీరయ్య, నూకల లక్ష్మీనర్సింహ, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చందాలభిక్షం, షేక్ ఖాశీం, సిద్ధిల వెంకటయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ హయాంలో లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లక్షల ఇండ్లను పేద ప్రజలకు మంజూరు చేసిందని, ఆ ఇండ్లలో నేడు ఎందరో జీవనం కొనసాగిస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా పటేల్ రమేశ్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర శనివారం సూర్యాపేట మండలంలోని కేటీఅన్నారం గ్రామం నుండి కుప్పిరెడ్డిగూడెం గ్రామం మీదుగా పిల్లలమర్రి గ్రామానికి చేరింది.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.సీఎం కేసీఆర్ తన 9 ఏండ్ల పాలనలో ఎంతమంది పేదవారికి డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటగా ప్రభుత్వ స్థలంలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి పేదవారికి ఇస్తామని చెప్పి.. తర్వాత సొంత స్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మాణం కోసం రూ.3 లక్షలు మంజూరు చేస్తామన్న మాటలు ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ఎక్కడో కొన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నామమాత్రంగా కట్టిస్తే నాణ్యత లోపంతో అప్పుడే శిథిలావస్థకు చేరుకున్నాయని విమర్శించారు.ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నేటి వరకు నిరుద్యోగులకు, నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడంతో పాటు, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఎన్నికలు పూర్తయి నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ, నేటికీ నిరుద్యోగులు నిరుద్యోగ భృతి, ఇచ్చిన దాఖలాలు లేవని ఆవేదన వెలిబుచ్చారు.సూర్యాపేట మున్సిపాలిటీలో విలీనం చేసిన కుప్పిరెడ్డిగూడెం, రాయినిగూడెం, పిల్లలమర్రి గ్రామాల్లో ఉపాధిపనులు లేక కూలీలు ఇబ్బంది పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గట్టు శ్రీనివాస్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి, నాయకులు ధరావత్ వెంకన్ననాయక్, నామా ప్రవీణ్, పాలవరపు వేణు, కుప్పిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పల్ల వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సాదక్, కోడి నాగరాజు, ఆనంద్,సత్తయ్య, కోట్ల బుచ్చమ్మ, సంజీవ, స్వామినాయుడు, ఫరూక్, వెలుగువెంకన్న, పిల్లల రమేశ్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం ఇవ్వాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ప్రజా పంపిణీ వ్యవస్థలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇవ్వాల్సిన రేషన్ బియ్యాన్ని ఇవ్వడం లేదని బీజేపీ సీనియర్ నాయకులు బందెల సుభాష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కరోనా సమయంలో కేంద్రంలోని బీజెపి ప్రభుత్వందేశ పేదలకు ఉచితంగా బియ్యం అందించిందని చెప్పారు. ఈ సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి పౌరునికి ఐదు కిలోల చొప్పున ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపెడుతుందని ఆరోపించారు.

కొమరయ్యకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరు రూరల్



శారాజి పేట గ్రామానికి చెందిన అయిల కొమరయ్య ని రాష్ట్ర దేవాదాయశాఖ లీగల్ ఆఫీసర్ గా ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్ లో వారి నివాసంలో. గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ పద్మ పర్వతాలు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్, సెక్రటరీ జనరల్ దూడల శ్రీధర్,అయిల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమ్యూనిటీ హాలా... గౌడ సంఘ భవనమా..!

- పాలడుగులో వివాదాస్పదంగా మారిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం
- కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తీర్మానం చేయలేదని సహ చట్టంలో వెల్లడి
- బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలంటున్న ప్రజలు

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై వివాదం నెలకొంది. ఎస్డిఎఫ్ నిధులు రూ.5 లక్షలతో నిర్మిస్తున్న భవనం బీసీ కమ్యూనిటీ హాలా లేక గౌడ సంఘం భవనమా అన్న చర్చ నడుస్తోంది. ఇందుకు ఆ భవనం నిర్మిస్తున్న స్థలమే కారణమని గ్రామస్తులంటున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్డీఎఫ్ నిధులు రూ.25 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్లు, మట్టిరోడ్ల పనులు చేస్తుండగా, అందులో రూ.5 లక్షలు బీసీ కమ్యూనిటీ హాల్ కు మంజూరు చేశారు. కాగా బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను 2022 డిసెంబర్ 11న స్థానిక సర్పంచ్ మరిపెల్లి యాదయ్య ప్రారంభించారు.

వివాదమేంటంటే...

గ్రామంలోని పాలసంఘం సమీపంలో గౌడ కులానికి చెందిన వ్యక్తికి ప్లాట్ ఉండగా ఆ స్థలాన్ని గౌడ సంఘం సభ్యులు కొనుగోలు చేశారు. బీసీ కమ్యూనిటీ హాల్ అదే స్థలంలో కట్టడానికి సర్పంచ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. పిల్లర్ గుంతలు కూడా తీశారు. గౌడ సంఘం సభ్యులకు చెందిన స్థలంలో నిర్మిస్తుండటంతో అది గౌడ సంఘ భవనమేనని, బీసీ కమ్యూనిటీ హాల్ కాదన్న చర్చ జరుగుతుండటం, సర్పంచ్ గాని, పంచాయతీ కార్యదర్శి గాని ఆ భవనంపై స్పష్టతనివ్వకపోవడంతో వివాదమైంది. గ్రామపంచాయతీ తీర్మానం చేసే బీసీ కమ్యూనిటీ హాల్ కడుతున్నామని, అది వివాదం కావడంతో మరోమారు గ్రామపంచాయతీ తీర్మానం చేస్తామని సర్పంచ్ గతంలోనే ప్రకటించారు. ఈనేపథ్యంలో గ్రామానికి చెందిన జి.మధుసూదన్ జనవరి 13న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దాంతో పాటు గ్రామంలో నిర్మిస్తున్నది బీసీ కమ్యూనిటీ హాలా లేక గౌడ సంఘ భవనమా, గ్రామపంచాయతీ తీర్మానం చేశారా, ప్రభుత్వ స్థలంలోనే నిర్మిస్తున్నారా, అన్న సమాచారం ఇవ్వాలని మధుసూదన్ సమాచార హక్కు చట్టం కింద పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేశారు. ఆ దరఖాస్తుకు పంచాయతీ కార్యదర్శి బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై గ్రామపంచాయతీ తీర్మానం చేయలేదని, భవనం ప్రైవేట్ గా కట్టుకుంటున్నారని, ప్రభుత్వ స్థలానికి సంబంధించిన రికార్డులు గ్రామపంచాయతీలో అందుబాటులో లేవని సమాధానమిచ్చారు. ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్నందున బీసీ కులాలందరికీ ఉపయోగపడేలా ప్రభుత్వ స్థలంలోనే బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రస్తుత భవనంతో ఎలాంటి సంబంధం లేదు
శ్రీనివాస్, పీఆర్ ఏఈ, మోత్కూర్

ప్రస్తుత స్థలంలో కడుతున్న ప్రైవేట్ భవనంతో మాకు ఎలాంటి సంబంధం లేదు. చెల్లింపులు కూడా చేయలేదు. గ్రామానికి మంజూరైన బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం లేదు. భవన నిర్మాణానికి ఎస్టిమేషన్ గాని, అగ్రిమెంట్ గాని కాలేదు.



గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ- ఆలేరు రూరల్

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మురిగాడి రమేష్ అన్నారు. శనివారం ఆలేరు మండలంలోని శరాజి పేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుల హక్కుల సాధన కోసం జరుగుతున్న పాదయాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ నెల 12న జనగాం జిల్లా పాలకుర్తి నుండి సీఐటీయూ పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు నామమాత్రంగా జీతాలు పెంచి వివిధ కేటగిరిలను రద్దుచేసి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకొచ్చారు . కారోబార్, బిల్ కలెక్టర్ల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా. జీవో నెంబర్ 51 తీసుకుని రావడం వల్ల కారోబార్ తో మల్టీపర్పస్ వర్కర్ విధానం ప్రజా ప్రతినిధుల ఇండ్లలో వ్యక్తిగత పనులు కూడా చేయించుకుంటున్నారని అన్నారు. ఈ నెల 15న జనగాం జిల్లా నుండి పెంబర్తి నుండి జిల్లాకు వస్తుందని ఈనెల 28న హైదరాబాద్ ఇందిరా పార్కులో కార్మికులు ఆధ్వర్యంలో పెద్ద బహిరంగ సభ ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు.సంగి రాజు, గ్యాదపాక రమేష్, పుట్టలమహేందర్, పుట్టల లక్ష్మి,పుట్టల నర్సమ్మ, కందుల పుష్ప తదితర కార్మికులు పాల్గొన్నారు.



ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సైన్స్‌ఫెయిర్

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని బీచ్ మొహల్ల ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలు కళా నైపుణ్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా కాచరాజు జయ్ ప్రకాష్. వినోద్ కుమార్. స్కూల్ కోరస్పాండ్ ఎండి.అజం, అధ్యాపకులు, పాల్గొన్నారు .

లక్ష్మమ్మ మృతిపట్ల సంతాపం

నవతెలంగాణ - భువనగిరి

ఎంఆర్పీఎస్ నాయకులు చింతల శంకర్ మాదిగ తల్లి , చింతల లక్ష్మమ్మ అకాల మరణం కుటుంబ పెద్ద ఆ కుటుంబానికి తీరని లోటని ఆ సంఘం నాయకులు చిలకమారి గణేష్ అన్నారు. శనివారం కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి రూ.5వేల ఆర్థిక సహాయం, 50 కిలోల,బియ్యం పంపిణీ చేశారు. ఆయన వెంట జిల్లా నాయకులు సురూపంగా సుగుణ, వుట్ల యాదగిరి , సిలువేరు జంగమ్మ, పసునారి స్వామి, కోట సుధాకర్, లాలయ్య మాదిగ చింతల పెద్ద యాదగిరి ,కోట లక్ష్మమ్మ ఉన్నారు.

13న కలెక్టరేట్ వద్ద బీసీలధర్నా

నవతెలంగాణ - భువనగిరి

ఈనెల 13న బీసీ సమస్యలపై జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించి ధర్నాలు జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి శనివారం ఒక ప్రకటన లో కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో బీసీలకు తగినంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు మన హక్కులను పోరాటాల ద్వారానే సాధించుకుంటామని తెలిపారు బీసీ నాయకులు ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.



వాటర్ ఫిల్టర్ పంపిణీ

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని మల్లెపల్లి గ్రామంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో రూ.40 వేల ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ మెమొరీ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ రేగు కొమరయ్య, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ యార శ్రీశైలం, మండల ఉపాధ్యక్షుడు ఈతాప నరసింహ, బుంగమట్ల సుధాకర్, గ్రంథాలయ వైస్ చైర్మెన్ పల్లెర్ల రామచంద్రము, కోక్కల బీరప్ప, భరణి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -భువనగిరి రూరల్



మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు చింతల శంకర్ మాదిగ తల్లి చింతల లక్ష్మమ్మ అకాల మరణం వారి కుటుంబానికి శనివారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలకమ్రరి గణేష్ రూ.5వేల ఆర్థిక స ఎ ఈ య ం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుర్పంగా సుగుణ, యాదగిరి, సిలువేరు జంగమ్మ , పసునారి స్వామి, కోట సుధాకర్, లాలయ్య, పెద్ద యాదగిరి, కోట లక్ష్మమ్మ పాల్గొన్నారు

రామనేశ్వరంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో రామనేశ్వరంలో శ్రీ సిద్ధగురు రమణానంద మహర్షి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే నైతికస్థాయి కాంగ్రెస్‌కు లేదు

నవ తెలంగాణ -ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు విమర్శించే నైతిక స్థాయి లేదని మున్సిపల్‌చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేలకోట్ల రూపాయలతో యాదాద్రి అభివృద్ధి జరిగితే జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో అత్యున్నత దేవస్థానంగా యాదాద్రి అభివృద్ధి చెందుతుంటే కాంగ్రెస్ నాయకులు కళ్ళు లేని కబోధిలా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆటో కార్మికులకు, రోడ్డు విస్తరణలో దుకాణాలు కోల్పోయిన బాధితులకు తొందర్లో ఎమ్మెల్యే శుభవార్త తెలియజేస్తారని చెప్పారు.మరోసారి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, మార్కెట్ వైస్ చైర్మెన్ గ్యాద పాక నాగరాజు,జిల్లా గ్రంథాలయం బాలస్వామి , పిఎసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, యూత్ అధ్యక్షులు పూల శ్రావణ్, జల్లి నరసింహులు, ముదిగొండ శ్రీకాంత్ ,చిమ్మి శివ మల్లు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

'బట్టివిక్రమార్క వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి'

నవతెలంగాణ- అడ్డగుడూర్

శాసన సభలో బట్టి విక్రమార్క మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలకు సంబంధించిన దానిలో వివాదాస్పద వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ , ప్రొఫెషనల్ అసోషియషన్ జిల్లా అధ్యక్షుడు దాసరి వీరన్న అన్నారు. శనివారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సంఘాల బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు బాధ్యతగా మాట్లాడితే ఆ పదవికి గౌరవం ఉంటుందని మరి ముఖ్యంగా రాజ్యాంగబద్ధమైన పదవులు ఉన్నవారు ఆచి చూచి మాట్లాడాల్సిన బాధ్యత ఉంటుంది కానీ అసెంబ్లీలో కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నాయకులు మల్లు బట్టి విక్రమార్క్ మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలకు సంబంధించిన దానిలో చాలా వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేశారన్నారు. దానిని తీవ్రంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖండిస్తుందని తెలిపారు.మత్స్యకార్మికుల సంబంధించిన గుర్తింపు విషయంలో 1964 లోనే బట్టు విక్రమర్క్ ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జీవో ఎంఎస్ 98 ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకు వచ్చినది. నాటి నుండి దాని ఆధారంగానే మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల మనుగడ కొనసాగుతుందనేది గుర్తించవలసిన అవసరం ఉందన్నారు. ఆ జీవోని ప్రమాణికంగా తీసుకొని నేటి వరకు మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలలో సభ్యత్వాలు ఇస్తున్న దానికి ఆయనకు తెలవక పోవడం అనేది బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బండి వెంకటేశం, నారాబోయిన శ్రీను, పెద్దగొని యాదయ్య, దొంతరబోయిన వెంకన్న, నారబోయిన కృష్ణ, మాదాసు రాములు, దాసరి ఈశ్వర్, దాసరి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

రైలు నుండి జారీపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్



ప్రమాదావశాత్తు రైలు నుండి జారీపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన యాదగిరి గుట్ట మండలం రామాజీ పేట గ్రామ సమీపంలో శనివారం ఉదయం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... ఎగువ లైన్ లో మైలు రాయి 253/13-15 వద్ద రైలు నుండి వ్యక్తి జారిపడడంతో మృతిచెందాడు. మృతుడి జేబులో లభించిన ఆధార్ కార్డ్ ఆధారంగా విశాఖపట్నం మల్కాపురంకు చెందిన నీలాపు రఘునాథరెడ్డి (45)గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

గంగరాజు దంపతులపూజలు

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని మాటూరు గ్రామంలో దుర్గమ్మ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు గంగరాజు దంపతులు పూజలో పాల్గొన్నారు. సందర్భంగా గుడి నిర్మాణానికి రెండు లక్షల రూ.116000 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న స్కైలాబ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్ ,,వాడు సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

డా.బెల్లి యాదయ్యకు జాషువా స్మారక పురస్కారం

నవతెలంగాణ -రామన్నపేట



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు, ప్రసిద్ధ కవి, విమర్శకులు, గాయకులు, డా. బెల్లి యాదయ్య పాలపిట్ట తెలుగు జాతీయ సాహిత్య మాసపత్రిక, విమల సాహితీ సంస్థలు సంయుక్తంగా దీపావళి సందర్భంగా నిర్వహించిన జాతీయ స్థాయి కవితల పోటీలో డా.బెల్లి యాదయ్య రాసిన నది పిలుస్తున్నది కవిత తృతీయ బహుమతికి ఎంపిక కావడంతో హైదరాబాదులోని త్యాగరాయ గానసభ లో నిర్వహించిన సమావేశంలో పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నిఖిలేశ్వర్ డా.బెల్లి యాదయ్యకు విమల సాహితీ- పాలపిట్ట జాషువా స్మారక కవితా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బెల్లి యాదయ్య మూసీనదితో తనకున్న అనుబంధాన్ని తెలుపుతూ 'నది పిలుస్తున్నది' కవితను సభికులకు వినిపించారు. ప్రసిద్ధ సాహిత్య వేత్త, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డా.ఏనుగు నర్సింహా రెడ్డి నది పిలుస్తున్నది కవితా విశేషాలను సభలో ప్రత్యేకంగా వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, ఏట మంజర్ జాఫ్రి, అధ్యాపకులు మక్బా, శ్రీకాంత్, డా.యాదగిరి, ఇందిర, మధు, బాలనర్సింహ, రమాదేవి, డా.తుల్జా భవాని, కిషన్, అనిత, సరిత తదితరులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థుల కమిటీ, కళాశాల అభివృద్ధి కమిటీ, విద్యార్థులు, స్థానిక సాహిత్యాభిమానులు ఆయన అభినందనలు తెలిపారు.

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ- అడ్డగుడూర్



మండలంలోని డి రేపాక గ్రామంలో 2016-17 పదోతరగతి బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామీణ కబడ్డీ పోటీలను శనివారంమార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ , రాపోలు యాదగిరి ప్రారంభించి క్రీడా దుస్తులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కంచర్ల చలపతి రెడ్డి బలెంల మధు, భైరు లింగయ్య ,చిప్పలపల్లి సైదులు, సూరారం రాజు, ముకెర్ల సైదులు, బందెల పెద్ద కిష్టయ్య, చిప్పలపల్లి నరేందర్, సూరారం నవీన్, బందేల చిన్న కిష్టయ్య, బోనాల నరేందర్, ముక్కెర్ల మచ్చగిరి ,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట పట్టణంతోపాటు ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు దిగుతున్నారని బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ ప్రవేశపెట్టినటువంటి పథకాలను ఆలేర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు వర్తింపజేసి స్థానిక ఎమ్మెల్యే ముందుకు తీసుకెళ న్నారని కొనియాడారు. సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ నాయకులు కనబడడం లేద అని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పులిహోర తిన్నారు తప్ప నరసింహస్వామికి ఏమి చేయలేదన్నారు. టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే ఆలోచన వారికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ బాబా,నాయకులు గౌటి సదానందం,బూడిది స్వామి ,మోత్కుపల్లి బిక్షపతి ,మోత్కుపల్లి భాస్కర్ ,పులిగిల్ల గిరి పాల్గొన్నారు.

స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సునీత

నవతెలంగాణ -ఆలేరుటౌన్



తెలంగాణ శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శనివారం స్పీకర్ ఛాంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

నేలమట్టమైన బీబీనగర్ బస్టాండ్

- నిలువ నీడ లేక ప్రయాణికుల అవస్థలు

నవతెలంగాణ- బీబీనగర్



నిలువ నీడ లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు, ఇది ఏదో మారుమూల ప్రాంతంలో కాదు, రాష్ట్ర రాజధానికి పాతిక కిలోమీటర్ల దూరంలో ఉన్నా బీబీనగర్ పట్టణం. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై యాదాద్రి టోల్ ప్లాజా నిర్వాహకులు బస్సు ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బస్టాండ్ ఇది, 15 రోజుల క్రితం అర్ధరాత్రి గుర్తుతెలియని లారీ అతివేగంగా బస్టాండ్‌ను ఢీ కొట్టడంతో బస్టాండ్ పూర్తిగా నేలమట్టం అయింది, అదృష్టవశాత్తు ఏలాంటి ప్రాణనష్టం జరగలేదు. కానీ బస్టాండ్ ఢీకొట్టిన లారీ మాత్రం తెలవరేసరికి టోల్ నిర్వాహకులు, పోలీసుల సహకారంతో అక్కడినుంచి తరలి వెళ్లింది. బస్టాండ్ మాత్రం అలాగే నేలమటమై ఉంది, నిత్యం సామాన్య ప్రజలు బస్సు ప్రయాణం కోసం బస్టాండ్ కు వస్తు ఉంటారు, కానీ ఇప్పుడు ప్రయాణికులు కనీసం కూర్చోవడానికి కానీ నిలుచోవడానికి కూడా వీలులేని పరిస్థితి నెలకొన్నది. జాతీయ రహదారిపై నిత్యం రాష్ట్ర రాజధాని నుండి యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థమై రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, రాకపోకలు సాగిస్తూ ఉంటారు కానీ వారు దృష్టి మాత్రం సామాన్య ప్రజలకు కోసం ఏర్పాటు చేసిన బస్టాండ్ పై పడకపోవడం దురదృష్టకరం, ఇకనైనా సంబంధిత అధికారులు తక్షణమే బస్టాండ్‌ను పునఃనిర్మించాలని ప్రజలు కోరుతున్నారు, లేనిచో రానున్న వేసవి కాలంలో ప్రయాణికుల అవస్థలు చెప్పలేని స్థితిలో ఉంటాయని ఆవేదన చెందుతున్నారు.

విహారయాత్రలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

విహారయాత్రలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏకశిల విద్యాసంస్థల ఆధ్వర్యంలో విహార యాత్రకు వెళ్తున్న సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విహారయాత్రలు మానసిక ఉల్లాసానికి తోడుపడనిస్తాయని విద్యార్థులతో తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, ఇతర అంశాలపై దృష్టి సారించి తమకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యాలయ అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చింతపల్లి

సంత్ సద్గురు సేవలల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవ సభను విజయవంతం చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొర్ర నరేష్‌నాయక్ అన్నారు. శనివారం ఆయన చింతపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 19 న ఛలో సుందరయ్య విజ్ఞానకేంద్రం హైదరాబాద్‌లో లంబాడీల ఆరాధ్యదైవం శ్రీ శ్రీ శ్రీ సాద్గురు సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తండాలో ఘనంగా నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారాలకు యాదగిరిగుట్టలో సేవాలాల్ మహారాజ్ మందిరం, బంజారా భవన్ నిర్మాణం కోసం 5 ఎకరాల భూమిని కేటాయించి 100 కోట్లు బడ్జెట్ కేటాయించాలని, ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని, తండాలో మద్యపానం నిషేధించి బెల్ట్ షాపును ఎత్తివేయాలన్నారు.

నేటి యువతరానికి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ స్ఫూర్తిప్రధాత

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

బీజేపీ సిద్ధాంతకర్త, భారతీయ జనసంఘ్ సంఘటన కార్యదర్శి పండిట్ దీన్దయాళ్ ఉపాధ్యాయ నేటి తరానికి స్ఫూర్తి ప్రధాత అని బీజేపీ రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో జరిగిన పండిట్ దీన్దయాళ్ ఉపాధ్యాయ 55 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దీన్దయాల్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అసెంబ్లీ ప్రభారి గోగిరెడ్డి లచ్చిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్ నాయక్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొండపాటి వెంకటరెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత, నాయకులు అశోక రెడ్డి, చల్లమల్ల సీతారామరెడ్డి, బంటుగిరి, చిలుకూరి శ్యామ్, నామిరెడ్డి రామచంద్రారెడ్డి, సత్య ప్రసాద్, బంటు యాదగిరి, కొండేటి శేఖర్, భాషా, సైదులు, రాంప్రసాద్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరెగూడెం గ్రామ ఆరెకుల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో ఆరెకుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంటాల సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. ఆరెగూడెం గ్రామశాఖ అధ్యక్షులుగా మురాల రామలింగస్వామి, ఉపాధ్యక్షులుగా సాపిడి ఆంజనేయులు, నాగలగాని శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శిగా నాగంపల్లి కిషోర్, కోశాధికారిగా భాగాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా సిందె నరసింహ, మోటె తిరుమలయ్య, ప్రచార కార్యదర్శులుగా లడే శ్రీనివాస్, మురాల తిరుమలయ్య, గౌరవ అధ్యక్షులుగా లడే రాములు, గౌరవ సలహాదారులుగా మోకిడి నరసింహ, మురాల చిన్న అంజయ్య, సాపిడి నరసింహ, సాపిడి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా నంద్యాల శ్రీనివాస్, ఎడ్ల శంకరయ్య, దుంబాల నవీన్, బెంబిరి శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగంపల్లి శ్యాంసుందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు భూతాల బిక్షపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి మురాల విజయ్ కుమార్, గ్రామ కుల పెద్ద సిందె ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఎంపీపీ అంగోత్ భగవాన్‌నాయక్

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మార్చి ఒకటి రెండు మూడు తేదీలలో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు విజయవంతం చేయాలని తిరుమలగిరి సాగర్ మండల ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ ప్రజలను కోరారు. శనివారం రంగుండ్లలో ఎంపీపీ భగవాన్‌నాయక్ వసతి గృహంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభల కరపత్రాన్ని ఆయన చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీన మిర్యాలగూడ పట్టణంలో పది వేల మందితో భారీ బహిరంగ ర్యాలీ సభ నిర్వహిస్తు న్నామని, ఈ మహాసభలకు మాజీ ఎంపీ ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందా కారత్, మంత్రి జగదీశ్ రెడ్డితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1000 మంది ప్రతినిధులు హాజ రవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమావత్ నరేష్‌నాయక్, తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షులు కొర్ర రాజు నాయక్, అనుముల మండల కార్యదర్శి రమావత్ రాముడునాయక్, హాలియా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సపావట్ ప్రదీప్‌నాయక్, జటావత్ చిట్టి భాయి, సేవానాయక్, ఆంగోతు మంగతానాయక్, మునావత్ హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ సేవాలాల్ గిరిజనులు దేవుడిగా కొలిచే సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని పండుగల జరుపుకుంటారు. బంజారాలకు దశ, దిశను చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ జన్మించారని చరిత్రకారులు చెబుతుంటారు. బంజారా జాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటేలా ఆ హింస సిద్ధాంతానికి పునాదులు వేశారు. దీంతో ఇతర కులాల వారికి కూడా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శంగా నిలిచారు. మహారాజ్ దేవత మేరామయాడికి సేవకుడిగా ఆమెకే షరతులు విధించి సాధించుకున్న భక్తుడు. బంజారాల ఉన్నతి కోసం ఎంతగానో కృషి చేశారు. తమను హింస పెడుతున్న బ్రిటిష్ వారితో పోరాడి జాతి పునర్నిర్మాణానికి కృషి చేశారు. ఫిబ్రవరి 15న ఆయన జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తోంది. సేవాలాల్ మహారాజ్ అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీ రాంజీనాయక్ తండాలో భీమానాయక్, ధర్మిణిబాయి దంపతులకు జన్మించారు.భీమానాయక్ కు నలుగురు కుమారులు సేవాలాల్, హప, బాదు, బాణ, సేవాలాల్ మొదటి వారు. పుట్టుకతోనే మహ జ్ఞానిగా ఉన్నారు. చిన్నతనంలోనే సకల విద్యలను అభ్యసించారు. ఎవరికి కష్టం వచ్చినా వారి సమస్యలను పరిష్కరించేవారు. ఒకరోజు మేరామయాడి కలలో దర్శనమిచ్చి సేవాలాల్‌ను భగత్‌గా మారాలని సూచించింది. తాను మద్యం ముట్టనని, మాంసం తిననని రక్తతర్పణ చేయలేనని, మద్యాన్ని నైవేద్యంగా ఇవ్వడం చేయలేనని సేవాలాల్ చెబుతారు. భక్తితో మాత్రమే పూజించగలనని విన్నవిస్తారు. దీంతో మేరామయాడి ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. సేవాలాల్ కుటుంబాన్ని ఇబ్బందులు పెడుతుంది. సేవాలాల్ చిన్న తమ్ముడు బాణాను, ఆంబోతును, గుర్రాలను, 3,755 పశువులను పూర్తిగా నాశనం చేస్తుంది. సేవాలాల్ కు ఒక పూట భోజనం కూడా కరవవుతుంది.

మేరామాయాడికే షరతులు

సేవాలాల్ మేరామాయాడికి కొన్ని షరతులు పెట్టి తను భగత్ గా ఉంటానని మాట ఇస్తాడు. శాఖాహారిగా ఉంటూ మద్యం సేవించబోనని సేవకుడిగా మారుతాడు. మేరామాయాడి అనుగ్రహించి అతని తమ్ముని పునరుజ్జీవింజేసి, సంపదను తిరిగి ఇస్తుంది. మేరామాయాడికి సవత్సరానికి ఒక సారి కడవ్, చుర్మో, పిండి వంటలు నైవేద్యం సమర్పిస్తామని, జీవహింసను చేయబోమని చెబుతాడు. సేవాలాల్ తన చివరిదశలో యవాత్మల్ జిల్లా డిగ్రాస్ తాలూకాలోని రాయి అనే తాండలో నివసించారు. తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన సేవాలాల్ 1806 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని బేరర్ అకోలా జిల్లాకు డిగ్రాస్ నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో పొర అనే గ్రామంలో నిర్యాణం చెందారు. ఆయన కుటుంబీకులు రెండు మందిరాలను నిర్మించారు. ఒకటి సేవాలాల్ మహారాజ్ కోసం, మరొకటి మేరామాయాడి కోసం. ఏటా ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా గుత్తి నియోజకవర్గంలో సేవాగఢ్, భోగ్ బండార్ నిర్వహిస్తారు. ఈసారి ప్రభుత్వం నిధులతో ప్రతి తండాలో సేవాలాల్ జయంతిని నిర్వహించనున్నారు.

సెలవు దినంగా ప్రకటించాలి


రమావత్ దినేష్ నాయక్ (గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు)



బంజారాల ఆరాధ్య దేవుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి.బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనులు దేవుడిగా కొలిచే సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని పండుగల జరుపుకుంటారు.ప్రతి తండాలో భోగ్ భండారో కార్యక్రమాలు నిర్వహించి సేవాలాల్ కార్యక్రమాలు చేపట్టాలి.

సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

చందులాల్ నాయక్ (సోషల్ మీడియా కన్వీనర్)



బంజారాలందరరూ తమ సంస్కృతిని కాపాడుకుంటూ సేవాలాల్ మహారాజ్ ఆదర్శంగా తీసుకోవాలి. జాతి అభ్యున్నతి కోసం పోరాటం చేసిన ఘనత సేవాలాల్ మహారాజ్‌కే దక్కుతుంది. ఏ ప్రభుత్వమూ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బంజారాల మనోభావాలు గుర్తించి సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరం.

మందడి మరణం సీపీఐకి తీరని లోటు

- ఈ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి మందడి
- పెండింగ్ ప్రాజెక్టుల సాధన నిర్మాణంలో అగ్రగామి
- సంతాప సభలో సీపీఐ నేతల వెల్లడి

నవ తెలంగాణ-చండూర్



మందడి నరసింహారెడ్డి మరణం పార్టీకే కాకుండా ఈ ప్రాంతానికి తీరని లోటని సీపీఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లావెంకటరెడ్డి, ఉజ్జిని రత్నాకర్‌రావు అన్నారు. శనివారం మందడి నరసింహారెడ్డి సంతాప సభ ఆయన స్వగ్రామం పుల్లెంల గ్రామంలో నిర్వహించారు. సంతాప సభలో మందడి నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నరసింహారెడ్డి గత 35 సంవత్సరాల నుండి ఈ ప్రాంత ప్రజలకు చనువుగా ఉంటూ పేద ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేశారని ఆయన సేవలను కొనియాడారు.

సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, మల్లెపల్లి ఆదిరెడ్డి పల్లె నర్సింహారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు పల్లె రవికుమార్, సహకార కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఎల్.శ్రావణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు నరసింహ, గాలయ్య, ఆర్.అంజయ్య చారి, వెంకటేశ్వర్లు మండల కార్యదర్శులు నలపరాజు సతీష్ కుమార్,బిక్షం రెడ్డి, చావల శ్రీను,ఎస్ రమేష్,పల్లె శేఖర్ రెడ్డి, భాస్కర్బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మరబోయిన వెంకన్న, బొడ్డు సతీష్, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, రామలింగయ్య, రాములు బొడ్డు వెంకటేశ్వర్లు, పల్లె యాదయ్య, మాధగోని విజయలక్ష్మీ, మందడి వెంకట్ రెడ్డి, ఊశయ్య వెంకటయ్య ,వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నరసింహారెడ్డి మృతి బాధాకరం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, చండూరు మండల పరిషత్ వైస్ ఎంపీపీ మందడి నరసింహారెడ్డి మృతి చెందడం బాధాకరమని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శనివారం నరసింహారెడ్డి దశదినకర్మ సందర్భంగా ఆయన పుల్లెంల గ్రామానికి వచ్చి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహారెడ్డి అకాల మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, గోపిడి వెంకట్ రెడ్డి, బొబ్బలి శ్రీనివాస్‌రెడ్డి, చెరుకు రాజు, పాలకూరి రాములు, గ్రామశాఖ అధ్యక్షులు మర్రెడ్డి నర్సిరెడ్డి, బొడ్డు శివకృష్ణ, గంట రాములు , ముక్కాముల రాజు, జెట్టి వెంకన్న, పోలే లోకేష్, ఇరిగి హరికాంత్, ఉయ్యాల సత్యనారాయణ, సూర వెంకన్న, పోలే నరేష్ తదితరులు ఉన్నారు.



డేవిడ్ మేరీ దశదిన కర్మలో కౌన్సిలర్ శిరీష మోహన్‌నాయక్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని కమ్మ సేవా సంఘం నందు ఇటీవల అనారోగ్యంతో మరణించిన సాల్మన్ రాజు సతీమణి డేవిడ్ మేరీ దశ దిన కర్మలో శనివారం 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ పాల్గొని మేరీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు మరియమ్మ,అనురాధ, నవరత్న కుమారి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘం అధ్యక్షులుగా పిట్టల కృష్ణ

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తిరుమలగిరి మత్స్య సహకార సంఘం అధ్యక్షులుగా పిట్టల కృష్ణను ఏకగ్రీవంగా ఏనుకున్నారు. శనివారం ఎన్నికల అధికారి షణ్ముక చారి ఆయనకు నియామక పత్రం అంద జేశారు. ఉపాధ్యక్షులుగా నీరుడి తిరుమలయ్య, కార్యదర్శిగా పిడిగం ఎల్లయ్యను ఏక గ్రీవంగాఎన్నుకున్నారు. సంఘం డైరెక్టర్లగా పిట్టల తిరుమల్, చంద్రవంక సైదులు, నీరుడి రవి, కటికర్ల మల్లయ్య, కూర వీరమ్మ, పిట్టల ఎల్లమ్మ లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందరికి వర్తించేలా కృషి చేస్తానని అన్నారు.



సీఎం సహాయనిధి పేదలకు వరం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

సీఎం సహాయ నిధి పేదలకు వరమని కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్ అన్నారు.నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఆరో వార్డుకు చెందిన ఓసుకుల మైసయ్య అనారోగ్యం కారణంగా హాస్పటల్లో చికిత్స నిమిత్తము సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కును అవార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్ శనివారం బాధితునికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు బి.ఆర్.ఎస్ నాయకులు పిట్ట సైదులు ,మంద కిషోర్, చిత్రం శ్యాము, వస్కుల కాశయ్య ,తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయానికి 24 గంటల కరెంట్ సరఫరా చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

వ్యవసాయానికి 24 గంటల కరెంట్‌ను సరఫరా చేయాలని కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో 24 గంటల కరెంటును సరఫరా చేసి ఇప్పుడు వ్యవసాయానికి కనీసం 9 గంటల కరెంటు కూడా సరఫరా చేయడం లేదన్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో ఎవరికీ తెలియడం లేదని, దీంతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే ఇచ్చిన హామీల ప్రకారం ప్రభుత్వం గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా వ్యవసాయానికి 24 గంటల కరెంటును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రమావత్ జగన్ నాయక్, ఎంపీటీసీలు రాణి రాజు, ఉపసర్పంచ్ మంగ్యానాయక్, ఖదీర్, సేవ, కార్తీక్, నాగేంద్ర, ఈదయ, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నడిమింటి గౌరయ్య సతీమణి మైసమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం బీఆర్ఎస్వీ నేత, గ్రామ ఎంపీటీసీ సిలువేరు విష్ణు మైసమ్మ కుటుంబానికి దశదినకర్మ ఖర్చుల నిమిత్తం 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నడిమింటి శ్రీను, వార్డు సభ్యులు జిల్లా కృష్ణ, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్తయ్య, ఉపాధ్యక్షుడు జిల్లా రాజు, గొడ్డటి యాదయ్య, అంబళ్ళ రమేష్, గోరిగ రమేష్, నడిమింటి కృష్ణయ్య, తిరుపతయ్య, రమేష్, పర్వతాలు, శ్రీకాంత్, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

నేడు జనగాం జిల్లా పాలకుర్తి గ్రామంలో జరిగే పంచాయతీ సిబ్బంది పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ కార్మికులకు పిలుపునిచ్చారు.శనివారం మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో పంచాయతీ సిబ్బందితో కలిసి ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.పంచాయతీ కార్మికులు మల్టీపర్పస్ విధానంతో సైడ్ కాలువలు, మోరీలు, స్తంభాలు, రోడ్లుఊడ్చడం, నల్లాలువదలడం, మీటింగులు జరిగిన, ప్రభుత్వ కార్యక్రమాలు జరిగిన అన్ని పనులు వారితో వెట్టిచేయిస్తున్నారన్నారు.కార్మికుల ఆత్మగౌరవం కోసం బిల్‌కలెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లు, కారోబార్లుగా, ఎన్ఎంఆర్‌గా గుర్తించాలని,కనీసవేతనం రూ.26 వేలివ్వాలని కోరారు.అందర్ని పర్మినెంట్ చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది జాఫర్, బాబు, పాపయ్య, చుక్కయ్య, ఆంజనేయులు, కోటయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



'శ్రీనివాస్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం'

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం చైర్మెన్ కుతాడి శ్రీనివాసు అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని, అతనిని వెంటనే విడుదల చేయాలని ఎరుకల సంఘం మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ మానుపాటి సతీష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుతాడి శ్రీనివాస్ అట్టడుగు స్థాయి నుండి పారిశ్రామికవేత్తగా, రాజకీయ నాయకుడిగా అంచలంచలుగా ఎదుగుతుంటే జీర్ణించుకోలేని కొంతమంది అగ్ర కులాల నాయకులు అక్రమ కేసులు బనాయించి, శ్రీనివాస్ కుమారుని వివాహం జరుగుతున్న సమయంలో ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా అరెస్టు చేయించడం నీచమైన చర్య అని తెలిపారు. బేషరతుగా కుతాడి శ్రీనివాసును విడుదల చేయాలని, లేని పక్షంలో ఎరుకల సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనల కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

రైతుల రుణమాఫీ ఏకకాలంలో చేయాలి

● టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వం రైతుల రుణమాఫీ విషయంలో జాప్యం చేయకుండా ఏకకాలంలో మాఫీ చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇనిచార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023-24 బడ్జెట్లో కూడా రైతుల పంట రుణాల మాఫీకి సరైన నిధులు కేటాయింపు చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కరెంటు కోతలు ఎక్కువ అయ్యాయని యాసంగి పంటలు నీటి సమస్య ద్వారా ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని, 24 గంటల నాణ్యమైన కరెంటును రైతులకు అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు దోమల వెంకటయ్య,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పగడాల లింగయ్య,మండల కార్యదర్శి పుప్పాల యాదయ్య, చిన్న మల్లేష్, అంజయ్య పాల్గొన్నారు.



విశ్రాంతి ఉద్యోగులకు ఉచితకంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సేవాసదనంలో శనివారం శ్రీ మహలక్ష్మి కంటి వైద్యశాల హైదరాబాదు ఆధ్వర్యంలో విశ్రాంతి ఉద్యోగులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో 62 మంది పెన్షనర్స్, 10 మంది ఉద్యోగులు, మరో ఇద్దరు జర్నలిస్టులు,పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో నలుగురికి ఆపరేషన్ అవసరం కాగా వారిని హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఉచిత ప్రయాణం, వసతి, భోజనం, కల్పించి అనంతరం తిరిగి దేవరకొండకు చేరుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఐజాక్, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి అంకం చంద్రమౌళి, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వనం బుచ్చయ్య, పాండరయ్య, తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర కులస్తులను ఎస్టీజాబితాలో చేర్చాలి

నవతెలంగాణ-చిట్యాల టౌన్

వడ్డెర కులస్తులని ఎస్టీ జాబితాలో చేర్చాలని వైయస్సార్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోకల అశోక్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునుగోడు ఎలక్షన్‌లో వారికి హామీ ఇచ్చి ఇంతవరకు దాన్ని అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో వడ్డెర కులస్తులకు పూర్తి న్యాయం జరుగుతుందని తెలిపారు.

ప్రశాంతంగా జవహర్ నవోదయ పరీక్ష

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లాలోని పలు కేంద్రాలలో నిర్వహించిన 9 వ తరగతి 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి గాను నిర్వహించిన ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 11:15 గంటల నుండి 1.45 గంటల వరకు పరీక్షజరిగింది. దివ్యాంగులకు అదనంగా 50 నిమిషాలు కేటాయించబడింది. పరీక్షా కేంద్రాలు నల్గొండ జిల్లాలో సెంటు ఆల్ఫోన్స్ హై స్కూల్, నల్గొండ పబ్లిక్ స్కూల్ మీర్ బాగ్ కాలనీ,జవహర్ నవోదయ విద్యాలయము చలకుర్తి క్యాంపు నందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప ప్రధానాచార్యులు ప్రిన్సిపల్ ఇంచార్జ్ స్వర్ణలత మాట్లడుతూ జిల్లాలో మొత్తం మూడు సెంటర్లలో1197 మంది రిజిస్టర్ కాగా 694 మంది పరీక్షకు హాజరయ్యారు. చలకుర్తి క్యాంప్ సెంటర్లో 408 మంది రిజిస్టర్ కాగా 225 మంది, నల్గొండ పబ్లిక్ స్కూల్లో 408 మంది రిజిస్టర్ కాగా 247 మంది, సెంట్ ఆల్ఫోన్సస్ సెంటర్లో 381 మంది రిజిస్టర్ కాగా 222 మంది హాజరయ్యారని తెలిపారు.



అరెస్టు చేసిన శ్రీనివాసులును వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ

అక్రమంగా అరెస్టు చేసిన తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర చైర్మెన్ కుతాడి శ్రీనివాసుని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మానుపాటి బిక్షమయ్య, ప్రధాన కార్యదర్శి కందుల అంజయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎరుకల కులానికి చెందిన కుతాడి శ్రీనివాస అట్టడుగు స్థాయి నుండి పారిశ్రామికవేత్తగా మరియు రాజకీయ నాయకునిగా ఎదుగుతుంటే కొంతమంది అగ్రవర్ణాల పెట్టుబడిదారులు రాజకీయ నాయకులు కుట్రపూరితంగా కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని అక్రమ కేసులను ఎత్తివేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేడ సైదులు, జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్, ప్రచార కార్యదర్శి మానుపాటి పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మానసకాలనీలో చోరీ

● బంగారం, నగదు అపహరణ

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

పట్టణంలోని కృష్ణమానస కాలనీలో ఇంట్లో దొంగలు పడి బంగారం, నగదు అపహరించిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. రూరల్ పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం చార్టెడ్ అకౌంట్ గా పనిచేస్తున్న కొండూరు నాగరాజు వ్యక్తిగత పని నిమిత్తం హైదరాబాద్ కు వెళ్లగా ఇంట్లో వాళ్ళ అమ్మ ఒక్కతే ఉంది. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కిటికీ బోల్టు విరగొట్టి మెయిన్ డోర్ తీసి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న రెండు తులాల బంగారం బిస్కెట్, నగదు అపహరించుకొని పోయినట్లు బాధితుడు నాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరసింహులు తెలిపారు.